సాహిత్య పేజీ ... 
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
వరంగల్ : fb.com/vaartha
PUBLISHED FROM WARANGAL, HYDERABAD, VIJAYAWADA,VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA,NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
22-8-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 203, పేజీలు : 10+4 వెల : 6.50

విజయ డెయిరీ పాల ధర రూ.2 పెంపు! 2లో

కేంద్రహోంమంత్రి అమిత్‌షాతో జూనియర్ ఎన్టీఆర్ భేటీ 7లో

# వచ్చేది బిజెపి సర్కారే



ఆదివారం మునుగోడులో జరిగిన బిజెపి సమరభేరి సభలో ప్రసంగిస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా..

సభకు హాజరైన అశేష ప్రజానీకం (పక్క చిత్రం)



## కమల తీర్థం పుచ్చుకున్న రాజగోపాల్

### కండువాకప్పి ఆహ్వానించిన అమిత్‌షా



ప్రజలకు అభివాదం చేస్తున్న అమిత్‌షా, రాజగోపాల్‌రెడ్డి

**నల్లగొండ, ఆగస్టు 21 ప్రభాత వార్త:** ఆదివారం మునుగోడులో నిర్వహించిన సమరభేరి సభలో మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బిజెపి ఆధ్వర్యంలో అమీత్‌షా ఆధ్వర్యంలో చేరారు. అమీత్‌షా బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ నన్ను కొనే శక్తి ఇంకా పుట్టలేదని, నేను అమ్ముడు పోయే వ్యక్తిని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నేను ఏ తప్పు చేయలేదు. మునుగోడు ప్రజల ఆత్మగౌరవం కోసం రాజీనామా చేశాను తప్పా ≫2

### అధికారం వచ్చాక తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా జరుపుతాం

### సిఎం కెసిఆర్ కుటుంబానికి కాళేశ్వరమే ఎటిఎం

### దుబ్బాక, హుజూరాబాద్ తరహాలో మునుగోడు బిజెపి ఖాతాలోకి

### తెలంగాణ ప్రజల్లో విశ్వాసం నింపేందుకు కార్యాచరణ సిద్ధం

### మునుగోడు సమరభేరి సభలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**నల్లగొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటంబానికి ఏటిఎంగా మారిందని కేంద్ర హోంశాఖ మాత్యులు అమీత్‌షా అన్నారు. ఆదివారం మునుగోడులో నిర్వహించిన సమరభేరి సభలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంను కెసిఆర్ ఎంఐఎంకు భయపడి ఉత్సవాలు నిర్వహించడం లేదన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించి తీరుతామన్నారు. తెలంగాణలో నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి రూ.3వేలు అందుతుందా అని సభలో నిరుద్యోగులను అడిగారు. తెలంగాణలో జిల్లాకు ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేస్తానన్నారు. నల్లగొండ జిల్లాకు అయిందా అని ప్రశ్నించారు. డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వకుండా బడుగు, బలహీన వర్గాలను మోసం చేస్తున్న కెసిఆర్‌కు తగిన గుణపాఠం తప్పదన్నారు. కేంద్ర ప్రభుత్వం అందించే ≫2

## ఢిల్లీకి రండి

### రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు అధిష్ఠానం ఆదేశం

### రంగంలోకి ప్రియాంకగాంధీ

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరోసారి ఎన్నికల వేడి నెలకొంది. ఎన్నికలకు సంబంధించి తేది ప్రకటించకుండానే మునుగోడు ఉప ఎన్నిక ప్రచారాలు, నేతల మధ్య మాటల యుద్ధాలు తారాస్థాయికి చేరుకున్నాయి. కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి రాజీనామాతో ఏర్పడిన ఉప ఎన్నిక యుద్ధ నువ్వా నేనా అన్నట్లు సాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే టిఆర్ఎస్ సమరశంఖం పూరించగా, ఆదివారం బిజెపి నేతలు మొదలు పెట్టారు. ఇక కాంగ్రెస్ వంతూ మిగిలింది. అయితే శనివారం ≫2

## కాంగ్రెస్ నుంచి దామోదరరెడ్డి సస్పెన్షన్

**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** టిపిసిసి లీగల్ సెల్ చైర్మన్ దామోదరరెడ్డిని కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్ చేశారు. ఈ మేరకు పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ రెడ్డి సస్పెన్షన్ చేశారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలను పాల్పడుతున్న దామోదరరెడ్డిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.

## 25 నుంచి జిల్లాల్లో కెసిఆర్ పర్యటన

### కొత్తగా 4 జిలాల్లో కలెక్టరేట్ల ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు21:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పలు జిల్లాల్లో పర్యటించనున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన అనంతరం... అన్ని జిల్లాల్లో సమీకృత కలెక్టరేట్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. నిర్మాణాలు పూర్తయిన సమీకృత కలెక్టరేట్లను ముఖ్యమంత్రి ప్రారంభించేందుకు షెడ్యూల్ ఖరారైంది. రాబోయే 20 రోజుల్లో రంగారెడ్డి, పెద్దపల్లి, నిజామాబాద్, జగిత్యాల జిల్లాల్లో సమీకృత కలెక్టరేట్ కాంప్లెక్స్‌లను ప్రారంభిస్తారని తాజా సమాచారం. ఈనెల 25న (గురువారం), మధ్యాహ్నం రెండు గంటలకు, నూతనంగా నిర్మించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని, ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రారంబించనున్నారు. ఆగస్టు 29న పెద్దపల్లి కలెక్టరేట్, సెప్టెంబర్ 5న నిజామాబాద్ కలెక్ట రేట్, సెప్టెంబర్ 10న జగిత్యాల కలెక్టరేట్ కార్యాలయాన్ని సిఎం కెసిఆర్ ప్రారంభించనున్నారు. ఇప్పటికే పలు జిల్లాల్లోని కలెక్టరేట్ ≫2

## మునుగోడు ప్రజలను మళ్లీ ముంచిన కెసిఆర్

### ఎల్ఎస్‌బికి రూ.5000 కోట్లు ఇవ్వాలి: పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 21 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మునుగోడులో జరిగిన ప్రజా దీవెన సభలో మునుగోడు సమస్యలను ప్రస్తావించలేదని, మరోసారి ఇక్కడి ప్రజలను మోసం చేశారంటూ టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. డిండి ప్రాజెక్టులో ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టంగా పోయారన్నారు. ఆదివారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ ఈరవర్తి అనిల్, యువజన కాంగ్రెస్ నాయకులు అనిల్ యాదవ్‌తో కలిసి మీడియా మాట్లాడారన్నారు. సిఎం కెసిఆర్ శనివారం మునుగోడు సభలో మునుగోడుకు ఏం చేసినారో, ఏం చేస్తారో చెప్పలేదన్నారు. జాతీయ రాజకీయాలు చెప్పి మళ్లీ వంచించే ప్రయత్నం చేశారన్నారు. రాజగోపాల్‌రెడ్డికి కోట్ల రూపాయలు కెసిఆర్‌కు సహాయం చేసినట్లు చెప్పారు. ఇద్దరి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటి? ఎందుకు సహాయం చేశారన్నారు. దాన్ని రాజగోపాల్‌రెడ్డి ఇన్‌కంటాక్స్ లెక్కల్లో చూపించారో చెప్పారన్నారు. రాజగోపాల్ ఆరోపణలపై సిఎం కెసిఆర్ వివరణ ఇవ్వాల్సిన ≫2



సూర్యప్రకాశ్ కుటుంబం (ఫైల్)

## నిజామాబాద్‌లో రియల్టర్ కుటుంబం ఆత్మహత్య

**హైదరాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త:** నిజామాబాద్ పట్టణంలో విషాదం వెలుగు చూసింది. ఓ రియల్టర్ కుటుంబం ఆత్మహత్యకు పాల్పడింది. ఆదిలాబాద్ పట్టణం లోని భుక్తాపూర్‌కు చెందిన రియల్టర్ సూర్యప్రకాష్ (37) తన భార్య అక్షయ (36), కూతురు ప్రత్యూష (13), కుమారుడు అద్వైత్ (10) లతో 10 రోజుల క్రితం నిజామాబాద్ పట్టణానికి వచ్చి ఓ హోటల్‌లో బసచేశారు. వీరంతా రూం నంబర్ 101లో ఉన్నారు. నగరంలో కొన్ని రోజులుగా పలు ప్రాంతాలను చూసిన వీరు హోటల్‌లోనే ఉంటున్నారు. నిజామాబాద్‌కు వీరు ఎందుకు వచ్చిందనేది తెలియరాలేదు. అయితే శనివారం రాత్రి సూర్యప్రకాష్ తన భార్య పిల్లలకు పురుగుల మందు తాగించాడు. అనంతరం తాను కూడా హోటల్ గదిలోనే ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా ఆదివారం మధ్యాహ్నం వరకు వీరున్న గది తలుపులు తెరుచుకోక పోవడం, ఇందులో వున్న వారు బయటకు రాకపోవడంతోహోటల్ సిబ్బందికి అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం ≫2

## వజ్రోత్సవాల ముగింపు నేడే

### ముఖ్యఅతిథిగా హాజరుకానున్న సిఎం కెసిఆర్

### ఎల్బీ స్టేడియంలో భారీగా ఏర్పాట్లు



స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు వేడుకల ఏర్పాట్లను ఆదివారం హైదరాబాద్‌లో పరిశీలిస్తున్న సిఎస్ సోమేశ్, డిజిపి మహేందర్‌రెడ్డి తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు21:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 8వ తేదీ నుంచి నిర్వహించినే స్వతంత్ర భారత వజ్రోత్సవాల' ముగింపు వేడుకలు సోమవారంనాడు ఎల్‌బి స్టేడియంలో అత్యంత వైభవోపేతంగా జరుగనున్నాయి. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ముఖ్య అతిధిగా హాజరయ్యే ఈ ముగింపు వేడుకల్లో పలువురు జాతీయ, అంతర్జాతీయ కళాకారులు పాల్గొని పలు సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రసంగంతో పాటు దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న తెలంగాణ సమరయోధుల వారసులను, ఇటీవల పలు అంతర్జాతీయ పోటీలలో మెడల్స్ సాధించిన తెలంగాణకు చెందిన క్రీడాకారులను ఇతర ప్రముఖులను సన్మానిస్తారు. 75 ఏండ్ల స్వతంత్ర భారత చరిత్రలో నిలిచిపోయే విధంగా దాదాపు మూడు గంటల పాటు అత్యంత అట్టహాసంగా అంగరంగ వైభవంగా ఆ ముగింపు ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో పేరుగాంచిన ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు శంకర్ మహదేవన్ మ్యూజికల్ కాన్సర్ట్, శివమణి సంగీత వాయిద్య విన్యాసం, పద్మశ్రీ పద్మజరెడ్డి బృందంచే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, వార్సీ బ్రదర్స్ చే ఖవ్వాలి, స్థానిక కళకారుల ప్రదర్శనలు ఉంటాయి. ఈ వజ్రోత్సవ ద్విసప్తాహం సందర్భంగా నిర్వహించిన వివిధ కార్యక్రమాలను తెలిపే లఘు వీడియో ప్రదర్శన ఉంటుంది. అనంతరం లేజర్ షోతో పాటు భారీ ఎత్తున బాణ సంచా ప్రదర్శనలతో వజ్రోత్సవాలు ముగుస్తాయి. దాదాపు 30వేల మంది ముగింపు ఉత్సవాలలో పాల్గొనే విధంగా రాష్ట్ర పాలనా యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, మున్సిపల్ కార్పొరేసన్ల మేయర్లు, చైర్మన్లు, డిసిసిబి చైర్మన్లు, ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు తదితర ప్రజాప్రతినిధులను ఈ ముగింపు ఉత్సవంలో పాల్గొనేందుకూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది.

రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి ప్రజాప్రతినిధులు అధికారులను సోమవారం ఎల్బీ స్టేడియంకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు ఏర్పాట్లు చేశారు. దేశానికే ఆదర్శంగా జరిగినే స్వతంత్ర భారత వజ్రోత్సవ ద్వి సప్తాహమ్' వేడుకలు ఆగస్టు 8వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా హెచ్ఐసిసిలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలు' ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాత్మాగాంధీ సహా, స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సమరయోధుల త్యాగాలను నేటి తరానికి అర్థం చేయించేందుకు రెండు వారాల పాటు వేడుకలు జరిగాయి. 8వ తేదీ నుంచి నిర్వహించిన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున ప్రజలు భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా భారత జాతిపిత మహాత్మాగాంధీపై నిర్మించిన గాంధీ చలన చిత్రాన్ని రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పిల్లలకు ఉచితంగా ప్రదర్శించడం ఈ ఉత్సవాలకు హైలెట్‌గా నిలిచింది. దాదాపు 23 లక్షల మంది విద్యార్థినీ విద్యార్థులు, యువకులు గాంధీ సినిమాను చూడటం దేశంలోనే మొదటిసారి. ఇంత పెద్ద స్థాయిలో గాందీ సినిమాను ప్రదర్శించడం దేశానికే ఆదర్శంగా నిలిచింది. దేశంలోని పలు రాష్ట్రాల అధికారులు తెలంగాణ అధికారులను ఇందుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ≫7



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 60.67 కోట్లు
మరణాలు-64.71 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 11,539
మరణాలు - 43

రాష్ట్రంలో కొత్తగా **252 కేసులు** మృతులు జీరో

2లో



# అప్పుల వల

(మొదటి పేజీ తరువాయి..)

### ఫొటోల మార్ఫింగ్‌తో వేధింపులు

రుణాలు తీసుకుని ఈఎంఐలు చెల్లించని వారితో పాటు చెల్లించని వారిని సైతం అదనపు వడ్డీ కోసం వేధిస్తున్నారు. తక్కువ మొత్తంలోనే అప్పులను ఇస్తూ ఎక్కువ మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తున్నారు. తీసుకున్న రుణం స్వల్పమే అయినా వడ్డీలు మాత్రం తలనొప్పి పెట్టిస్తున్నాయి. ఈఎంఐల చెల్లింపుల్లో ట్రాక్ తప్పగానే రుణం తీసుకున్న వారి ఫోటోలనూ ఆ కుటుంబంలోని మహిళల ఫోటోలనూ అత్యంత దారుణంగా మార్ఫింగ్ చేస్తున్నారు. వాటిని బంధువులు, మిత్రుల ఫోన్ నంబర్లకు వాట్సాప్‌లో షేర్ చేస్తున్నారు. ఈ అవమానాలు భరించలేక బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలున్నాయి.

### యువతపై ప్రభావం

యువత యూట్యూబ్‌లోని వీడియోలకు ఆకర్షితులవుతున్నారు. ఇళ్లలో తల్లిదండ్రులకు తెలియకుండా ఈ యాప్‌ల ద్వారా రుణాలను పొందుతున్నారు. కరోనా సమయం నుంచి ప్రారంభమైన ఈ యాప్‌ల గోల ఇప్పుడు పెరిగిపోయింది. అందరి చేతుల్లోనూ అండ్రాయిడ్ ఫోన్లు ఉండడంతో వీడియోలు చూడగానే క్షణాల్లో యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుంటున్నారు. ముఖ్యంగా డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులు ఈ విధంగా యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకుని అప్పులు తీసుకుంటున్నారు. వాటికి చెల్లించాల్సిన ఈఎంఐల కోసం మరోచోట చేతులు చాచాల్సిన పరిస్థితి వస్తోంది. ఫలితంగా రెండు చోట్ల అప్పులు తీరకపోగా రుణ భారం మరింతగా పెరుగుతోంది. వారం రోజులు, 15 రోజులు, నెల రోజులకు ఈఎంఐలు చెల్లించేలా పరిమితి పెడుతున్నారు.

### ఉత్తరాదిలో యాప్‌ల రూపకల్పన

రుణ యాప్‌ల రూపకల్పన మొత్తం ఉత్తరాదిలో జరుగుతోంది. వాటికి సంబంధించిన సర్వర్లు మాత్రం విదేశాల్లో ఉంటున్నాయి. యాప్‌ల్లో వివరాలు నమోదు చేస్తే చాలా సులభంగా రుణాలు మంజూరు చేస్తామని వస్తున్న ప్రకటనలన్నీ ఉత్తరాది ప్రాంతాల నుంచే ఎక్కువ వస్తున్నాయి. కొన్ని యాప్‌ల సంస్థలు మాత్రం దక్షిణాదిలోని బెంగుళూరు కేంద్రంగా పనిచేస్తున్నాయి. ఈ యాప్‌లు పనిచేయడానికి ఆధారమైన సర్వర్లను మాత్రం విదేశాల్లో నిర్వాహకులు అమర్చుకుంటున్నారు. యాప్‌లో ఉన్న డేటాను పోలీసులకు ఇవ్వకుండా ఉండేందుకు నిర్వాహకులు ఈ విధంగా విదేశాలను ఎంచుకున్నట్లు తెలుస్తోంది. బాధితులు ఎవరైనా పోలీసులను ఆశ్రయిస్తే మాత్రం కొద్ది రోజుల పాటు మౌనంగా ఉంటున్నారు. ఆ తర్వాత మళ్లీ కథ మామూలుగా నడిపిస్తున్నారు.

### యాప్‌ల ఊబిలోకి దిగొద్దు

రుణ యాప్‌లు పెద్ద మాయాజాలంగా మారింది. ఈ ఊబిలో అడుగుపెట్టకపోవడమే మంచిదంటూ పోలీసులు చెబుతున్నారు. ఒక్క యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని సంప్రదింపులు మొదలుపెడితే మన డేటా మొత్తం మిగిలిన యాప్‌లకు వెళ్తోంది. తక్కువ మొత్తంలో అప్పుల కోసం యాప్‌ల వలలో పడొద్దు..చాలా మంది ఎలాంటి హామీ లేదని భావిస్తున్నారు. ఫోటోలు , బంధువులు, మిత్రుల ఫోన్ నెంబర్లే యాప్‌ల నిర్వాహకులు హామీగా భావిస్తారు. యాప్‌ల ద్వారా రుణాలు తీసుకుని బాధితులుగా మారిన వారు చివరికి పోలీసులకు ఫిర్యాదులు చేస్తున్నా ఫలితముండటం లేదు.. బాధితులకు అవగాహన కల్పించడం తప్ప..



# సీనియర్ సిటిజన్స్ హక్కులకు ప్రత్యేక చట్టాలు

## న్యాయ చైతన్య సదస్సులో జడ్జీ ధీరజ్‌కుమార్

*మధిర,ఆగష్టు 21, ప్రభాతవార్త :*

ప్రపంచ సీనియర్ సిటిజన్ దినోత్సవం సందర్భంగా ఆదివారం పెన్షనర్స్ కమ్యూనిటీ హాల్‌లో న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మధిర న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జీ డి ధీరజ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సీనియర్ సిటిజన్‌నస యొక్క హక్కుల కోసం ప్రత్యేకమైన చట్టాలు ఉన్నాయని, పిల్లలు వారి పట్ల వివక్ష చూపినప్పుడు, బాధ్యతారహితంగా వ్యవహరించినప్పుడు వాళ్ళ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి అన్ని అవకాశాలు ఉన్నాయని, మీరు ఏ విధమైనటువంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో వాటిని ప్రతి శనివారం లోక్ అదాలత్ సందర్భంగా సమస్యలను వివరిస్తూ వినతిపత్రం ఇచ్చినట్లయితే ప్రతివాదులని పిలిపించి న్యాయం చేయడానికి ప్రయత్నిస్తామని, సీనియర్ సిటిజన్స్ వారి యొక్క హక్కులను తెలుసుకొని, సాధన కోసం కృషి చేసినట్లయితే కచ్చితంగా మీకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. సీనియర్ సిటిజ్ యాక్ట్ గురించి సోదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సంఘం అద్యక్షులు పారుపల్లి వెంకటేశ్వరరావు, కార్యదర్శి చెన్నంశెట్టి సత్యనారాయణ, వెంకన్న, లీగల్ సెల్ కార్యదర్శి సూర్యనారాయణతో పాటు న్యాయవాదులు పాల్గొన్నారు.

# బృహత్‌పల్లెప్రకృతి వనంలో మొక్కలు నాటిన జిల్లా అడిషనల్ కలెక్టర్

*రఘునాథపాలెం ఆగష్టు 21 ప్రభాతవార్త*



భారత స్వాతంత్ర్య దినోత్సవం వజ్రోత్సవాలలో భాగంగా మంచుకొండ గ్రామపంచాయతీలోని బృహత్ పల్లెప్రకృతి వనంలో ఆదివారం జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్‌బాడీస్) స్నేహలత, డి.ఆర్.డి.ఒ. డి.ఆర్.డి.ఏ విద్యాచందనలు మొక్కలు నాటారు. మంచుకొండ గ్రామ సర్పంచ్ విజయదీపక్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపివో పద్మయ్యనాయుడు, ఈసీ దీపక్, ఫీల్డ్ అసిస్టెంట్, పాలకవర్గ సభ్యులు, అటవీశాఖ అధికారులు, సెక్రటరీ మధు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్ఫూర్తిని రగిలించిన వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి..)

జనగామ జిల్లాకేంద్రంలోని సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జడ్పీచైర్మన్‌సంపత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డాక్టర్ టి.రాజయ్య, మున్సిపల్‌చైర్‌పర్సన్ పోకల జమునలతో కలిసి కార్యాలయంలో జెండాల పంపిణీకార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి జాతీయపతాకం ఎగిరేలా చర్యలు తీసుకున్నారు. అనంతరం గాంధీ చలనచిత్రాన్ని మంత్రి విద్యార్థులతో ప్రజాప్రతినిధులతో అధికారులతో కలిసి తిలకించారు. పదవతేదీన వనమహోత్సవ కార్యక్రమంలో మొక్కలు నాటింపచేశారు. 11న ఫ్రీడంరన్ ను జాతీయజెండాలతో రైల్వేస్టేషన్ వద్దనుంచి బస్టాండ్ వరకు కొనసాగించి పండుగ వాతావరణం కల్పించారు. 11,12వ తేదీలలో క్రీడాపోటీలు నిర్వహించారు. 12న రక్షాబంధన్‌ను పురస్కరించుకుని మతాలకు అతీతంగా వృద్ధులకు, వికలాంగులకు రాఖీలు కట్టారు. 13న ఫ్రీడం ర్యాలీ బస్టాండ్‌నుంచి బతుకమ్మకుంట వరకు నిర్వహించి త్రివర్ణరంగులతో కూడిన బెలూన్లను ఎగురవేసి జాతీయ సమైక్యతను చాటారు. అలాగే 14న బతుకమ్మకుంటలో జరిగిన జానపద కళాకారుల ప్రదర్శనలు సంస్కృతికి సాంప్రదాయాలకు అద్దంపట్టింది. 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 16వ తేదీన జాతీయ గీతాలాపన కార్యక్రమం జిల్లాకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద భారీ ఎత్తున చేపట్టారు. సాయంత్రం కవిసమ్మేళనం నిర్వహించారు. 17వ తేదీన నియోజకవర్గాలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటుచేసి ప్రతీ నియోజకవర్గానికి 75మంది చొప్పున మొత్తం 225మంది రక్తదానం చేశారు. 18న మినీస్టేడియంలో ఫ్రీడమ్ కప్ నిర్వహించి క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. 19న మంత్రి సితారాంపురంలో పర్యటించి జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వృద్ధులను శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం వారికి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. 20వ తేదీన వజ్రోత్సవా ద్విసప్తాహ వేడుకలలో రంగోలి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా మహిళలు, యువతులు పాల్గొనగా గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. 21న వనమహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య జనగామ మున్సిపల్ పరిధిలో, వడ్లకొండ గ్రామంలో మొక్కలునాటారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు జిల్లాలో ఘనంగా నిర్వహించారు.

# పట్టాలు ఇప్పించండి మహాప్రభో

సాగులో ఉన్న వ్యవసాయ భూములకు పట్టాలు ఇవ్వకపోవడం వల్ల రైతులు ఆవేదన చెందుతున్నారు. కొన్ని వందల సంవత్సరాలుగా సమస్య ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది. ఘో(గో)రి కొత్తపల్లి, కుమ్మరిపల్లి, జమ్‌షెడ్ బేగ్ పేట, రాజక్కపల్లి, బాలయ్యపల్లి, కొప్పుల గ్రామాలకు చెందిన రైతులు కాస్తు చేసుకొని జీవనం సాగిస్తున్నారే తప్పా ఘోరీ కొత్తపల్లిలోని 2014సంవత్సరంలో అప్పటి కలెక్టర్ ఆకునూరి మురళి గోరికొత్తపల్లి గ్రామంలో ప్రజాదర్బార్ అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం కోసం గ్రామాల వారీగా కమిటీలు వేయడం జరిగింది. అలాగే ఆర్డీఓ, కలెక్టర్ ఆదేశాల మేరకు ఫామ్ 10 ప్రకారం ఎకరానికి రెండు వేల చొప్పున వసూలు చేసి ఆర్డీఓ కలెక్టర్ ఖాతాలో జమ చేయడం జరిగింది. అయినప్పటికీ ఈసమస్య పరిష్కారానికి నోచుకోలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పటి శాసన సభ్యులు సిరికొండ మధుసూదనా చారి ఇప్పటి శాసన సభ్యులు గండ్ర వెంకటరమణా రెడ్డి గ్రామాలలో సమావేశాలు జరిగినప్పుడు రైతులు భూముల పైన ఆందోళన చెందిన సందార్భాలు ఎన్నో ఉన్నాయి కానీ ఎలాంటి ప్రయోజనం లేదని రైతులు వాపోతున్నారు. ఆందోళన కార్యక్రమాలు చేపటట్డం వల్ల గ్రామాలలో సమావేశం నిర్వహించకుండానే నాయకులతో సమాచార సంప్రదింపులు జరుపుఉతన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి, ఘోరీ కొత్తపల్లి శివార్లలోని వ్యవసాయ భూములకు పట్టాలు పంపిణీ చేయాలని ఈప్రాంత ప్రజలు, రైతుల చిరకాల వాంఛ.

### మండలం అయ్యేనా..?

**-అక్కల రాహూల్ : నిజాంపల్లి**



నిజాం నవాబు ఆస్థానంగా కొనసాగిన గోరికొత్తపల్లిని మండలంగా మారుస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రకటించారు. మండలంగా మారడం మంచిదే కానీ నిజాం పేరిట ఉన్న భూములపై తమకు హక్కులు దక్కడం కష్టంగా మారుతుందనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మండలం ఏర్పాటు ప్రకటనతో ఇప్పటికే భూముల ధరలకు రెక్కలు వచ్చాయని పేర్కొంటున్నారు. పెద్ద మండలంలో ఉన్న భాగంగా గోరికొత్తపల్లి మండలం అయితే మండల స్థాయిలో తాము రాజకీయంగా ఉన్నత పదవులు దక్కించుకోవచ్చని, భౌగోళికంగా వచ్చే సమస్యలను సైతం ద్వితీయ శ్రేణీ నాయకులు ఖాతరు చేయడం లేదు. ఇప్పటికే తిరుమలగిరి గ్రామస్థులు తమను రేగొండ నుంచి వీడదీయద్దని రోడ్డెక్కి ఆందోళనలు చేయడంతో పాటు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. రాజీకాయంగా ఓట్లు రాల్చడానికి మండలం ఏర్పాటును తెరపైకి తెచ్చారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### -పట్టాలు పంపిణీ చేయాలి మహాప్రభో..

**-అక్కల రాజమొగిలి : నిజాంపల్లి**



ఘోరి కొత్తపల్లి గ్రామ శివార్లలోని వ్యవసాయ భూములకు, షెడ్యూల్డ్ కులాలకు చెందిన అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలి. కొన్ని దశాబ్దాలుగా సాగు చేసుకొని జీవిస్తున్నాము. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, బీసీలు, మాతాతలు, ముత్తాతలు, దొరకు వెట్టి చాకిరి చేసేవారు. ఘోరీ సాహెబ్‌లు పేరు మీదే భూములకు పట్టాలు ఉండడంతో రైతులు కాస్తులో ఉన్న పట్టాలు లేకపోవడం వల్ల రైతులకు సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతు భీమా, వ్యవసాయ రుణాలు బ్యాంక్ అధికారులు ఇవ్వడం లేదు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి భూములకు పట్టాలు ఇప్పించాలి.

### -పేరుకే భూమి ఎలాంటి ఆధారాలు లేవు..

**-కందికొండ ఆనందం : కొత్తపల్లి-కే గ్రామం**



నేనే గత 48 సంవత్సరాల నుండి వ్యవసాయం చేస్తున్నాను. బ్యాంకుల్లో ఎలాంటి రుణాలు తీసుకోలేదు. నేగు సాగు చేసినటువంటి వ్యవసాయ భూమి నాలుగు ఎకరాలు ఉంది కానీ పట్టా కాలంలో సులేమాన్ ఘోరీ ఉండటం వల్ల నాకు పట్టా కాలేదు. దీనికి ప్రభుత్వం స్పందించి తక్షణమే నాపేరు మీద పట్టా చేయవలసిందిగా ఆవేదన వ్యక్తం చేస్తున్నా.

### -ప్రభుత్వ పథకాలకు అనర్హులం..

**-వనపర్తి శ్రీను - గాంధీనగర్ గ్రామం**

మాకు ఉన్నటువంటి భూముల్లో గత 68 సంవత్సరాల నుండి సాగు చేస్తున్నాము. భూముల మీ ద సులేమాన్ ఘోరీ పట్టాలు ఉండడం వల్ల మాకు ఎలాంటి రుణాలు, పథకాలు గాని వర్తింపజేస్తలేరు. కావున ఇట్టి విషయాన్ని తక్షణమే ప్రభుత్వం స్పందించి మాకు తగిన న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నాం.

### -అధికారులు, నాయకుల దృష్టికెళ్లినా ప్రయోజనం లేదు..

**-నాంద్రే అశోక్ : నిజాంపల్లి**



అప్పటి జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి గ్రామాల వారీగా కమిటీలు వేయడం జరిగింది. కమిటీ సభ్యులం అందరం కలిసి పలుమార్లు తహశీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్, అప్పటి తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ మధుసూదనచారి దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేదని వివరించారు. ఈసమస్య గత వందల సంవత్సరాల నుండి వెంటాడుతుంది. ఇప్పటికైనా ప్రభుత్వం ఈసమస్యలపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించి రైతులను ఆదుకోవాలని కోరారు.

# ఆపరేషన్ వికటించి మహిళ మృతి



నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త

ఆపరేషన్ వికటించి మహిళ మృతిచెందిన సంఘటన పట్టణంలోని శశి ప్రైవేటు ఆసుపత్రిలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. వివారల్లోకి వెళితే గూడూరు మండలం చిర్రకుంట తండాకు చెందిన దరంసోతు వాలమ్మ(50) అనే మహిళా లివర్ సంబందిత వ్యాదితో ఆసుపత్రిలో చేరింది. దీంతో డాక్టర్లు వ్యాది తీవ్రతను గుర్తించి ఆపరేషన్ చేయాలని చెప్పడంతో ఇందుకు వాలమ్మ బంధువులు అంగీకరించగా ఆపరేషన్ వికటించి వాలమ్మ మృతిచెందింది. దీంతో మృతురాలి బందువులు డాక్టర్ల నిర్లక్ష్యం వల్లనే వాలమ్మ మృతిచెందిందని ఆసుపత్రి ముందు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ఎస్ఐ బొజ్జ రవీందర్ సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఇదిలా ఉంటే వాలమ్మ మృతికి కారకులైన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని బంధువులు ఆరోపించారు.

# రోడ్డు ప్రమాధంలో వ్యక్తి మృతి

నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త

జాతీయ రహదారిపై జరిగిన ప్రమాధంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని రామతీర్ధశివారు బిల్లానాయక్ తండా సమీపంలో గల జాతీయ రహదారిపై ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసుల కథనం ప్రకారం నర్సంపేట పట్టణంలోని నెహ్రూనగర్ కాలనికి చెందిన ముత్యం శ్రీకాంత్(26) ములుగు జిల్లా పస్త్ర గ్రామానికి వెళ్లి నర్సంపేటకు తన ద్విచక్ర వాహనంపై తిరిగి వస్తున్న క్రమంలో బిల్లానాయక్‌తండా సమీపంలో ఎడ్ల బండి, ద్విచక్ర వాహనం డీకొట్టుకొట్టుకొని క్రిందపడి పోవడంతో శ్రీకాంత్ అక్కడికక్కడే మృతిచెందారు. శ్రీకాంత్ తండ్రి సూరయ్యకు తీవ్ర గాయాలు కాగా వారిని నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరళించి చికిత్స చేయిస్తున్నట్లు ఎస్ఐ నార్లాపురం రాజారాం పేర్కొన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజారాం పేర్కొన్నారు. తరుచు జాతీయ రహదారిపై ఇలాంటి ప్రమాధాలు జరుగుతున్నాయని ఇలాంటి ప్రమాధాలకు లోనుకాకుండా ఉండేందుకు వేగాన్నితగ్గించి వాహనదారులు తమ గమ్యానికి సురక్షితంగా చేరుకోవాలని ఆయన ప్రయాణికులకు సూచించారు.





## డ్రంక్ అండ్ డ్రైవ్‌లోపట్టుబడితే కఠినచర్యలు తప్పవు

శాయంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని చౌరస్తాలో మద్యం మత్తులో వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని డ్రంక్ అండ్‌డ్రైవ్‌లో పట్టుబడితే చర్యలు తప్పవని శాయంపేట ఎస్ఐ ఇమ్మడి వీరభద్రరావు అన్నారు. డ్రంక్ అండ్‌డ్రైవ్ కేసులో పట్టుబడిన వారికి జిల్లాకేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తా రన్నారు. ఈసందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్‌కేసులో పట్టుబడిన వ్యక్తులకు తాగి వాహనాలు నడపడం వల్లజరిగే అనర్థాల గురించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## మైనర్ బాలికకు అండగా చైల్డ్‌లైన్




ఖానాపురం, ఆగస్టు 21, ప్రభాతవార్త

మైనర్ బాలికకు చైల్డ్‌లైన్ 1098 అండగా నిలిచిన సంఘటన ఆదివారం ఖానాపురం మండలంలోని పెద్దమ్మగడ్డ గ్రామంలో చోటు చేసుకుంది. మైనర్ బాలికకు వివాహం చేయడంతో తన భర్త ఇంటి దగ్గర ఉండకుండా పారిపోయి చైల్డ్‌లైన్1098కు సమాచారం అందించడంతోవెంటనే చైల్డ్‌లైన్ జిల్లా కోఆర్డినేటర్ వీరబాబు సభ్యుడు కొము మ్మ సతీష్ అంగన్వాడి ఆయా కమల వెంటనే ఆ బాలిక ఎక్కడుందో ఆచూకి తెలుసుకొని రక్షించారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరు పరచడం జరిగింది. జిల్లా చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ ఆదేశానుసారం ఆ బాలికకు సఖి సెంటర్ నందు ఆశ్రయం కల్పించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైల్డ్‌లైన్ జిల్లా సభ్యుడు రమేష్, సఖి సెంటర్ కౌన్సిలర్ నరజాహ, కేస్ వర్కర్ సుధలు పాల్గొన్నారు.

## దొంగలించిన దేవుడి హుండీ చెరువుకుంటలో ప్రత్యక్షం

గార్ల, ఆగస్టు21 ప్రభాతవార్త:



మండల పరిధి మర్రిగూడెం గ్రామంలోని శ్రీవేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో గత గురువారం రాత్రి చోరికి గురైన వెండి సామాగ్రితో పాటు హుండి,లలో ఆదివారం స్వామివారి ఆలయం సమీపంలోని కుంట చెరువు సమీపంలోని చెట్లపొదల్లో ప్రత్యక్షమైంది. గుర్తు తెలియని దొంగలు స్వామివారి ఆలయం తలుపులకు వేసి తాళాలను పగులగొట్టి గర్భగుడిలోకి చొరబడి స్వామివారికి సంబందించిన సుమారు 10లక్షల విలువైన వెండి సామానులు దొంగలించిన విషయం విదితమే. చోరిచేసిన హుండి కుంట చెట్ల పొదల్లో పడిఉండటాన్ని ఓరైతు గుర్తించి పోలీసులకు సమాచారం అందించగా ఎస్సై బాణోత్ వెంకన్న, క్లూస్‌టీం దేవాలయం సమీపంలోని హుండి పడిఉన్న స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించి ఆధారాలను సేకరించారు.

## ప్రమాదవశాత్తు బావిలోపడి ఆవుమృతి

గార్ల, ఆగష్టు21 ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి పాడి ఆవుమృతి చెందిన విషాదసంఘటన మండల పరిధి ముత్తితండా గ్రామంలో ఆదివారం జరిగింది. బాధితరైతు భూక్య మోహన్ తెలిపిన వివరాల ప్రకారం వ్యవసాయ పనుల నిమిత్తం పోలం వద్దకు తనతో పాటు పాడిఆవును తీసుకెళ్ళడం జరిగిందని, పోలంపనులు చేస్తుండగా ఆవు పొలంగట్టుపై గడ్డిమేస్తున్న క్రమంలో సమీపంలో ఉన్న బావిలో ప్రమాదవశాత్తు కాలుజారి పడి మృతి చెందిందని కన్నీటి పర్యంతం అయ్యారు. 45వేల రూపాయలు విలువ చేస్తుందని ప్రభుత్వం ఆర్ధిక సహాయం అందించి ఆదుకోవాలని బాధిత రైతు కుటుంబం వేడుకున్నారు.

## మడికొండ ఇన్స్పెక్టర్ గా జి.వేణు

వరంగల్ క్రైమ్, ప్రభాతవార్త



గ్రేటర్ వరంగల్ కమీషనరేట్ పరిధిలోని హన్మకొండ జిల్లా మడికొండ పోలీస్టేషన్ ఇన్స్పెక్టర్‌గా జి.వేణు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో వరంగల్ మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్‌గా జయశంకర్ భూపాలపల్లిలో విధులు నిర్వహించి సాధారణ బదిలీల్లో భాగంగా మడికొండ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఏదైనా స్టేషన్ ఏదైనా ప్రజా సేవలో విధానం మారదన్నారు. ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ విషయంలో ఉన్నతాధికారులు, ప్రజలు మన్ననలు పొందేలా నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## అదుపుతప్పిన ప్రేమ..

### కెనాల్‌లో పడిపోయిన ద్విచక్రవాహనం బయటపడ్డయువకుడు.. బాలిక మృతి జీబీ తండాలో విషాదం





కొడకండ్ల, ఆగస్టు21, ప్రభాతవార్త

కొడకండ్ల మండలకేంద్రంలో ప్రేమజంట ద్విచక్రవాహనం అదుపుతప్పి విషాదం చోటుచేసుకున్న ఘటన శనివారం రాత్రి పదిగంటలకు చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం జీబీతండాకు చెందిన ప్రేమజంట ద్విచక్రవాహనంపై వెళ్లుతూ అదుపుతప్పి బైక్‌తో సహా కెనాల్‌లో ప్రేమికులు పడిపోయినట్లు తెలిపారు. శనివారం జరిగిన ఈ సంఘటనలో కెనాల్‌లో పడిన యువతి గల్లంతు కాగా యువకుడు ఈదుకుంటూ బయటపడినట్లు వివరించారు. జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ పరిధిలోనికొడకండ్ల మండలకేంద్రంలో జరిగిన ఈ సంఘటనలో జీబీతండాకు చెందిన గుగులోతు మమత(17) మైనర్‌బాలికగా, యువకుడు దేవరుప్పుల మండలంలోని ధర్మాపురం తండాకు చెందిన బానోతు వెంకన్నగా అనుమానం వ్యక్తంచేశారు. శనివారం యువకుని పుట్టిన రోజు సందర్భంగా జీబితండాకు వచ్చిన యువకుడు అమ్మాయి బంధువులు చూడడంతో బండిపై వేగంగా వెళ్లి అదుపుతప్పి కెనాల్‌లో పడడంతో ప్రమాదం చోటుచేసుకుందని, కెనాల్‌లో పడిన మమత మృతిచెందినట్లు తెలిపారు. ఈసందర్భంగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత



నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త

పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన మంలంలోని చంద్రయ్యపల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. అక్రమంగా డంపు చేసిన పీడీఎస్ బియ్యం ఉన్నది అనే సమాచారం మేరకు రైడ్ చేయగా మాటేటి రాంబాబు రామనర్సయ్య ఇట్లో అక్రమంగా దాచిన 15 క్వింటాల పీడీఎస్ రైస్ పట్టుకోవడం జరిగింది. దీనిపై కేసు నమోదు చేశారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

భూపాలపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త

లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన భూపాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మంజూర్ నగర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. మంజూర్ నగర్‌లోని కెఎస్ఆర్ గార్డెన్ వద్ద టిఎస్25టి2655అనే నెంబర్ గల లారీ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి(30) అక్కడికక్కడే మృతి చెందాడు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.






## రాజకీయ ప్రయోజనాల కోసమే మునుగోడు ఉప ఎన్నిక




**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

రాజకీయ ప్రయోజనాల కోసమే మునుగోడు ఉప ఎన్నికను ప్రజల ముందుకు తెచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూన్నారని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి ఆందోళన వ్యక్త చేశారు. ఓట్లు సీట్లు అధికారం దోపిడియే బూర్జువ పార్టీల లక్ష్యం అని, వర్గ సమాజిక జమిలి పోరాటాలే ప్రజా సమస్యలకు పరిష్కారం అన్నారు. అదివారం భారత మాసిస్టు కమ్యూనిస్టు పార్టీ ఐక్య నర్సంపేట డివిజన్ స్థాయి ప్లినరీ సమావేశం కామ్రేడ్ వంగల రాగసుధ, కొత్తకోండ రాజమౌళి అద్యక్ష వర్గంగా స్థానిక ఓంకార్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గాదగోని రవి మాట్లాడుతూ గత ఎన్నికలు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్యన అనైక్యత సృష్టించి అదికార పబ్బాన్ని గడుపుతున్నాయని, ఒక వైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెస్తున్న అప్పులు లక్షల కోట్లు పెరిగిపోతున్నాయని మరోవైపు ప్రజా సమస్యలు పరిష్కారం కాకపోగా పెరిగిన ధరలు నిరుద్యోగం దరిద్రం నేరాలు గోరాలు ఆకలి చావులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలు ఆలోచనలను పక్కదారి పట్టించడానికి ఉప ఎన్నిక పేరుతో బీజేపీ, టీఆర్ఎస్ ఆడుతున్న నాటకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి గోనె కుమారస్వామి, డివిజన్ కార్యదర్శి కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు. నాగెల్లి కొమురయ్య, డివిజన్ సహాయ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, డివిజన్ నాయకులు కొత్తకొండ రాజమౌళి, సింగతి మల్లికార్జున్, కలకోట్ల యాదగిరి, ఎల్లబోయిన రాజు, జన్ను రమేష్, గట్టిక జమున, గాజుల వెంకటయ్య వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్ లిస్టులో అవకతవకలు

**ఆగ్రహం వ్యక్తం చేసిన సర్పంచ్ చాడా తిరుపతి రెడ్డి**



**నడికూడ, ప్రభాతవార్త:**

నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్షన్ లిస్టులో అవకతవకలు జరిగాయని గ్రామ సర్పంచ్ చాడా తిరుపతి రెడ్డి ఆరోపించారు. అదికారులు అదికార పార్టీకి సంబందించిన వారు కుమ్మక్కై లిస్టు తయారు చేశారని గ్రామ సర్పంచ్‌కు గాని ఉప సర్పంచ్‌కు గాని ఎలాంటి సమాచారం లేకుండానే డైరెక్టుగా సమావేశంలోకి తీసుకువచ్చారని ఒక సర్పంచ్‌గా తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని ఆయన మీడియా ముందు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందులో లోపాలున్నాయని సెంట్రల్ ఉద్యోగులకు ఒకే కుటుంబంలో ఇద్దరు ముగ్గురికి ఇచ్చారని ఆయన ఆరోపించారు.

## దేశ ఔన్నత్యాన్ని చాటేలా వజ్రోత్సవ వేడుకలు

### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల, ఆగస్టు 21, ప్రభాతవార్త**

దేశ ఔనత్యాన్ని చాటేలా వజ్రోత్సవ వేడుకలు జరుపుకోవడం శుభపరిణామమని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు. 75 సంవత్సరాల స్వతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే జాతీయ గీతాలాపన, రక్తదాన శిభిరాలతో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ధర్మారెడ్డి పట్టణంలోని సీతారాంపురంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి మున్సిపల్ చైర్మన్, కమీషనర్లతో కలిసి ఆయన మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర దినోత్సవ వేడుకలను తెలంగా రాష్ట్రం ఎంతో ఘనంగా నిర్వహించిందని, ఈ నేపథ్యంలోనే మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు రూపొందించడం కేవలం ముఖ్యమంత్రి కేసిఆర్‌కే చెల్లుతుందని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ శేషాంజన్‌స్వామి, సిఐ పుల్యాల కిషన్, ఎస్ఐ ప్రశాంత్‌బాబు, సమన్వయ కమిటీ సభ్యులు పావుశట్టి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు నల్లెల్ల జ్యోతి, అనిల్‌కుమార్, దామెర మొగిళి, అడపా రాములు, మర్క ఉమాదేవి, రఘుపతిగౌడ్, పసుల లావణ్య రమేష్, బండి రాణి, సదానందం, మడికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## దళితుల జీవితాల్లో వెలుగులు నింపడానికి దళితబంధు పథకం



### ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**పరకాల, ఆగస్టు 21, ప్రభాతవార్త**

దళితుల జీవితాల్లో వెలుగులు నింపడానికి ముఖ్యమంత్రి కేసిఆర్ దళితబంధు పథకం ప్రవేశపెట్టారని పరకాల శాసన సభ్యుడు చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని దళితబంధు కాలనీకి చెందిన ఒంటేరు కుమార్ స్టాలిన్ కిరణాన్ని ఎమ్మెల్యే ప్రారంభించాం ఈసందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడుతూ దళితుల జీవితాల్లో వెలుగులు నింపి భావితరాలకు బంగారు బాట వేయాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ దళితబంధు పథకం అమలు చేస్తున్నారని అన్నారు. దళితులు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు దళితబంధు పథకం ప్రవేశపెట్టారన్నారు. బడుగు బలహీణ వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎనోన్న పథకాలు అమలు స్తూ ముఖ్యమంత్రి దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. దళితబంధు పథకం ద్వారా ఒక్క రూపాయి కూడా బ్యాంక్‌లోన్ లింకేజీ లేకుండా 10లక్షల రూపాయలను నేరుగా దళితుల అకౌంట్లలో జమ చేయడం జరిగిందన్నారు. దళితులు వారు కోరుకున్న రంగాల్లో ఎదిగేందుకు మంచి యూనిట్లను ఎంచుకొని ఆర్థిక సాధికారత సాధించాలన్నారు. దళితులు దళితబంధును సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా భలోపేతం కావాలన్నారు. దళిత బంధుతో క్లీనర్‌గా, డ్రైవర్‌గా ఉన్న అతను నేడు వాహనానికి యజమాని అయ్యాడు అని అన్నారు. దళితుల కన్న కలల నిజమవుతాయని తెలిపారు. దళిత యువకులు వృత్తి విద్యలో నైపుణ్యం సాధించి మంచి మార్గం ఎన్నుకోవాలని ఒకే మూస పద్దతిలో అందరు ఒకటే యూనిట్ ఎన్నుకుండా వారి వృత్తులలో విజయాలు సాధించినప్పుడు మాత్రమే దళిత బంధు పథకం విజయం సాధిస్తుందని రాభోయే రోజుల్లో అన్ని వర్గాల సంక్షేమానికి ముఖ్యమంత్రి ప్రణాళికలు సిద్దం చేశారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారాలు నమ్మి మోసపోవద్దని అభివృద్ధి సంక్షేమం కళ్ల ముందే ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కమీషనర్ శేషు, కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సంక్షేమ హాస్టల్‌లో సమస్యలను పరిష్కరించాలి

**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి జమైక్య(ఎఐఎఫ్‌డీఎస్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సంక్షేమ హాస్టల్‌లో సమస్యలు పరిష్కరించాలని నర్సంపేట ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజన హాస్టల్‌ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్లో సమస్యలు వలయంలోగా మారిపోయాయని సంక్షేమ హాస్టళ్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్లో అరకొర వసతులతో నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు. సరైన మరుగుదొడ్లు లేకుండా, నాణ్యతలేని భోజనంతో చాలా మంది విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు, అదేవిధంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాస్మోటిక్ చార్జీలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వసతి గృహాల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 25 నుండి 30 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మోటార్ సైకిల్ యాత్ర 1200 వందల కిలో మీటర్ల యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాను సావిత్రి, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గూడ సాయిరాం, జన్ను రమేష్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ గనిగాని బిందు, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా రాష్ట్ర సహాయ కార్యదర్శి వంగాల రాగసుధరాణి, అఖిల సుమలత తదితరులు పాల్గొన్నారు.



## కాలుష్య నియంత్రణ కోసం ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలి!

### ఎంపీపీ కందకట్ల కళావతి

**సంగెం, ఆగష్టు 21, ప్రభాతవార్త**

కాలుష్య నియంత్రణ కోసం ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలని సంగెం ఎంపీపీ కందకట్ల కళావతి అన్నారు. 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా సంగెం మండలంలోని కుంటపల్లి గ్రామంలో వేయి మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని గ్రామంలో రోడ్లకిరువైపులా మొక్కలు నాటగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామాల్లోని రోడ్లకిరువైపులా ప్రతి ఇంటిలో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా కళావతి మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు సందర్భాలను బట్టి మొక్కలు నాటడమే కాకుండా ఎపుడైనా ప్రతి ఒక్కరు తమ ఇళ్ళల్లో మొక్కలు నాటి స్వచ్ఛమైన గాలిని ఆస్వాదించి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె తెలిపారు. గ్రామ సర్పంచ్‌లు ప్లాంటేషన్‌లో మిగిలిన మొక్కలను గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో కుంట పల్లి గ్రామ సర్పంచ్ కావటి వెంకటయ్య ఉపసర్పంచ్ జక్క దూడయ్య, ఎంపీడీఓ మల్లేశం గౌడ్, ఎంపీఓ కొమురయ్య మండలరైతు సమితి అధ్యక్షులు కందకట్ల నరహరీ, ప్రేత్యక అధికారి బొజ్జ సురేష్ ఏపీఓ లక్ష్మి, టీఏరాజు కార్యదర్శి వాజీద్, కార్యనిర్వాహణ అధికారి, వీరస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ రవికుమార్, కో ఆప్షన్ మెంబర్ భూసాని మొగిలి, వీఓఏ మాధవి, మహిళ సంఘాలు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.





## వధూవరులను ఆశీర్వదించిన రేవూరి



నెక్కొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన గన్ను రాము-రజినీల కుమారుడు ఉదయ్‌కుమార్-వినీత్‌ల వివాహ వేడుకకు నూతన వధూవరులను మాజీ ఎమ్మెల్యే బిజెపి జాతీయ నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, గన్ను వైకుంఠం, గన్ను రాజారాం, గన్ను గిరినాథం, గన్నుసత్యం, గన్ను కృష్ణ, కాసు మల్లికార్జున్‌రెడ్డి, లైషెట్టి వినయ్, గోపగాని శ్రీకాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామార్శ



దుగ్గొండి, ఆగస్టు 21, ప్రభాతవార్త

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన కొలిపాక అరుణ ప్రమాధవశాత్తు విద్యుత్ షాక్‌తో మృతిచెందారు. ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి బహుజన సమాజ్ పార్టీ నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ డ్యాగల శ్రీనివాస్ వేసి నివాళ్లర్పించారు. మృతురాలి భర్త సుధాకర్ కుమార్తెలు కుమారున్ని పరామర్శించి ఓదార్చారు.వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి రంజిత్‌కుమార్, ఈదుల వెంకటేశ్వర్లు, ఉపాల, మామునూరి నవీన్, ఈదుల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## సుదర్శన్ హోవనం అష్టోత్తర శత కలశాభిషేకం మహోత్సవం

వైరా,ఆగస్ట్21,ప్రభాతవార్త:

వైరా మండలం గొల్లపూడి గ్రామ సమీపంలోని పులిగుట్ట శ్రీలక్ష్మీనర్సింహస్వామి దేవాలయంలో పవిత్ర శోభా పవిత్రోత్స వ సహిత లక్ష్మీనరసింహ సుదర్శన్ హోవనం అష్టోత్తర శత కలశాభిషేక మహోత్స వ కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. దేవాలయంలో లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు, గోపూజ నిర్వహించారు. అనంతరం యాగం కార్యక్రమాలను ప్రారంభిం చారు. యాగశాలలో పుణ్యాహవచనం దీక్షాధారణ అఖండ దీపారాధన మృత్యుం గ్రహణం అంకురార్పణ అగ్ని ప్రతిష్ఠాపన లోక కళ్యాణార్థం సుదర్శన లక్ష్మీనరసింహ హోమం కార్యక్రమాలను వేదపండితులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ప్రసాద్, ఉత్స వాల కమిటీ ఇంచార్జి జగన్మోమన్‌రావు మాట్లాడుతఊ శ్రీలక్ష్మీనరినసంహస్వామి దేవాలయంలో ఈ నెల21వ తేది నుండి 23వ తేది వరకు పులికొండ లక్ష్మీనర్సింహస్వామి దేవాలయం ప్రాంగణంలో ప్రత్యేకంగా యాగశాలలో శ్రీలక్ష్మీనరినసంహస్వామి యాగం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని, 23వ తేదీన శ్రీలక్ష్మీనరినసంహస్వామి వారి కళ్యాణం, మహ అన్నదానం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ అధికారులు వేణు గోపాల్, నరసింహు లు, పివి.రమణ, వెంక టేశ్వర్లు, వైరా మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం, గ్రామ సర్పంచ్ పసుపులేటి వినోద, ఎసైనస వీరప్రసాద్, ఆలయ పూజారి అనంతా చార్యులు, వెంకటేశ్వరరావు దంపతులు, వేదపండితులు, భక్తులు



## పోచమ్మ బోనం ఎత్తుకున్న నగర మేయర్ గుండు సుధారాణి



పోచమ్మమైదానం, ఆగస్టు 21, ప్రభాతవార్త

శ్రావణమాసంలో ప్రారంభమయ్యే పోచమ్మ బోనాల కార్యక్రమం గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని అత్యంత ప్రాచీన ప్రసిద్దిగాంచిన పోచమ్మ ఆలయంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న పోచమ్మ బోనాల కార్యక్రమంలో పాల్గొని ప్రేత్యక పూజలు నిర్వహించి బోనం ఎత్తుకున్న నగరమేయర్ గుండు సుధారాణి ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగ ప్రజలందరికీ పోచమ్మ బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తు నగర ప్రజలు బోనాల సందర్బంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి ఆధ్వర్యంలో భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశారని భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజించి బోనాలు సమర్పించుకొని ప్రజలు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డివిజన్ ముఖ్య నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తాటికాయలలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

### భక్తి శ్రద్ధలతో పోచమ్మతల్లికి బోనాలు సమర్పించిన భక్తులు





ధర్మసాగర్, ఆగష్టు 21, ప్రభాతవార్త

మండలంలోని తాటికాయల గ్రామంలో ఆదివారం పోచమ్మతల్లి బోనాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పెద్దఎత్తున భక్తులుపాల్గొని భక్తి శ్రద్ధలతో పోచమ్మతల్లికి బోనాలు సమర్పించారు. బోనాల పండగ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెసరు రమేష్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు .గ్రామాన్ని సీరియల్ బల్బ్సుతో అలంకరించారు.

## మంత్రి హరీష్‌రావుకి ధన్యవాదాలు

### ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య

పెనుబల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త ::

తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖా మంత్రి తన్నీరు హరీష్‌రావు ఇటీవల సత్తుపల్లిలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులకు, శంకు స్థాపనకు వచ్చిన సందర్భంగా కల్లూరు, పెనుబల్లి మండలాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులు తనఖీ చేయగా ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పెనుబల్లి వైద్య విధాన పరిషత్ హాస్పటల్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరగా, ఆదివారం పెనుబల్లి వైద్య విధాన పరిషత్ ఆసుపత్రికి 30 పడకల భవన నిర్మాణానికి రూ. 7.50 కోట్లు నిధులు మంజూరు చేస్తూ జీవోను విడుదల చేయటం పట్ల మంత్రి హరీష్‌రావును సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కలిసి ధన్యవాదాలు తెలిపారు. పెనుబల్లి మండల ప్రాంత ప్రజల తరపున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, మంత్రి తన్నీరు హరీష్‌రావులకు ఎమ్మెల్యే సండ్ర హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




## సాయిబాబా మందిరం నిర్మాణానికి భూమిపూజ



శాయంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త:

మండలకేంద్రంలో సర్పంచ్ కందగట్ల రవి ఆధ్వర్యంలో షిర్డిసాయిబాబా సత్సంగ మందిరం ట్రస్టు సహకారంతో సాయిబాబా మందిరం నిర్మాణానికి భూమిపూజ నిర్వహించడం జరిగింది. అనంతరం సర్పంచ్ కందగట్ల రవి మాట్లాడుతూ సాయిబాబా మందిరం నిర్మించాలనే సంకల్పంతో సుమారు పదిలక్షల 50వేల తో భూమిని కొనుగోలు చేసి మందిర నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందన్నారు. సాయిబాబా మందిరం నిర్మాణంలో దాతలు పాలుపంచుకోవాలని, ట్రస్టు ద్వారా నిర్మాణం చేపడుతున్నామని భక్తులు అందరు సహకరించాలన్నారు. విరాళాలు ఇచ్చే దాతలు ట్రస్టుకు అందచేయాలని, కమిటీ సభ్యులుగా గన్ను వేణు, కాంబత్తుల ప్రకాష్, సామల బుజ్జన్న, అనుకారి అశోక్, మామిడి ప్రమోద్, బాసని వెంకటేశ్వర్లు, మామిడి రమేష్‌లను ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 4న హన్మకొండ జిల్లా టీయుడబ్ల్యుజె(ఐజెయు) మహాసభ



నయీమ్‌నగర్, ఆగస్టు 21, ప్రభాతవార్త:

సెప్టెంబరు 4న హన్మకొండ జిల్లా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్(ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్) మహాసభ రాష్ట్ర కమిటీ బాధ్యుల అనుమతితో నిర్వహించనున్నట్లు ఐజెయు నాయకులు దాసరి కృష్ణారెడ్డి, టీయుడబ్ల్యుజె అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంకణాల సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మహాసభ నిర్వహణకు సంబంధించి సన్నాహకసమావేశం హన్మకొండ ప్రెస్‌క్లబ్‌లో శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించి ముందకు పోవాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇప్పటికే యూనియన్ సభ్యత్వనమోదు కార్యక్రమంలో పెద్దఎత్తున జర్నలిస్టులు పాల్గొని సభ్యత్వాన్ని స్వీకరించారని, మరో మారు ఈనెల26 ఐజెయు కౌన్సిల్ సభ్యులు టీయుడబ్ల్యుజె రాష్ట్ర నాయకుల సమావేశం నిర్వహించాలనే నిర్ణయం మేరకు జరగనున్నట్లు ప్రకటించారు.

## కల్లూరులో వనమహోత్సవం

కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా కల్లూరు మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని ఎన్‌ఎస్‌పి కెనాల్ సైట్ నందు ఆదివారం బ్లాక్ ప్లాంటేషన్ 1000 వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సీహెచ్. సూర్యనారాయణ, తహశీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌బాబు,ఎంపిడిఓ, ఎంపిఓ, ఏపిఓ, సర్పంచ్, రైతు సమన్వయ సమితి సభ్యులు లక్కినేని రఘు నీరజ, ఈఓ కృష్ణారావు పాల్గొన్నారు.




## ఘనంగా వృక్షోత్సవ వేడుకలు

**నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలో మొక్కలను నాటి వృక్షోత్సవ వేడుకలు అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదివారం నిర్వహించారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఆవరణంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ మొక్కలు నాటి ఈ వృక్షోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పిలుపు మేరకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశానుసారం ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అనంతరం హరితహారం కార్యక్రమం రుద్రగూడెం గ్రామంలో నిర్వహించి పల్లె ప్రకృతి వనం ఆరోగ్య ఉపకేంద్రం ఆవరణంలో మొక్కలు నాటారు. ప్రతి వ్యక్తి భారత వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రతి గ్రామం హరితవనంలా తీర్చిదిద్దబడాలంటే తప్పనిసరిగా మొక్కలను నాటి ఆ మొక్క సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని ఆమె మండల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్‌కుమార్, సర్పంచ్‌లు నానబోయిన రాజారాం, మల్లాడి కవిత విజేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ధర్మేందర్, పద్మనాభస్వామి, ఉపసర్పంచ్ కోటి, వార్డు సభ్యులు ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, వివిధ సంఘాల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా సాగిన మొక్కలు నాటే కార్యక్రమం



**చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మండలంలో ఆదివారం చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా కొనసాగింది. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు హరితహారంలో వివిధ గ్రామాల్లో సామూహికంగా వృక్షోత్సవం చేపట్టారు. ఇందులో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నాయకులు ప్రజా ప్రతినిధులంతా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడివో దయాకర్ మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చెట్ల యొక్క ప్రధాన్యతను గుర్తించి హరితహారంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుండె మల్లయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎండి.రఫి, పశువైద్యాధికారి మంజిలాల్, ఫీల్డ్ అసిస్టెంట్ కవిత, వార్డు సభ్యులు రాసమల్ల సతీష్, నర్మెట్ట సాంబయ్య, కందిక సునిల్, సాదు నర్సింగరావు, గట్ల రాంబాబు, సురేందర్, బాషు, ఆకులపల్లి అజయ్, సుదర్శన్, మాధవి పాల్గొన్నారు.

## బాదిత కుటుంబానికి దొంతి పరామర్శ



**చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో బాదిత కుటుంబాన్ని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన నేతం ఎల్లమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు. కాగా బాదిత కుటుంబానికి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు రూపాయలు మూడువేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య, మైబుసింగ్ రాథోడ్ బీసీసెల్ ఉపాధ్యక్షుడు బాషబోయిన బిక్షపతి, గ్రామపార్టీ అధ్యక్షుడు కనకమల్లు, నర్సు నాయక్, రమేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే పెద్దికి చిత్తశుద్ధి లేదు

### మాజీ ఎమ్మెల్యే రేవూరి



**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఏమాత్రం చిత్త శుద్ధి లేదని బిజెపి చేపట్టిన పర్యటనతో ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి భయపడి పాతవాగ్ధానాలనే కొత్తగా అమలు చేస్తూ మోసం చేస్తున్నాడని బిజెపి రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి తాను పలు కాలనీలను సందర్శించి ప్రజల ఇబ్బందులను బహిర్గతం చేయడంతో ఎమ్మెల్యే పెద్దికి వనుకు పుట్టిందన్నారు. 2018 ఎన్నికల ముందు తనను ఎన్నికల్లో గెలిపిస్తే అన్ని కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మిస్తానని 35 కుల సంఘాలకు కమ్యూనిటి భవనాలు నిర్మిస్తానని అదేవిధంగా రింగ్‌రోడ్డు నిర్మాణం చేసి పట్టణాన్ని సుందరీకరణ చేస్తానని హామీలు గుప్పించి ఓట్లు వేయించుకొని ఎమ్మెల్యేగా గెలిచి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నప్పటికి ఎలాంటి హామీలు నెరవేర్చలేదన్నారు. ఇటీవల కాలంలో తాను ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా చూసి ప్రజలను చైతన్య పరచడంలో పార్టీ ఎన్నికల్లో ఎక్కడ బుద్ధి చెబుతారో అని భయపడి హడావుడిగా మున్సిపల్ సమావేశం నిర్వహించి గతంలో చేసిన ప్రతిపాధనలను తిరిగి కొత్త ప్రతిపాధనలుగా పంపుతూ మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ఎమ్మెల్యేకు అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే 2014 ఎన్నికల ముందు జూరాల నుంచి పాఖాలకు నీరందిస్తామని పిడుగులు చెరువులు గుంటలు అనుసంధానం చేసి గీసుగొండ మండలం ధర్మారం నుండి నర్సంపేట వరకు ఇండస్ట్రీయల్ కారిడార్ చేస్తామని నిర్చి పరిశోదన కేంద్రం ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీలను ఎంత వరకు నెరవేర్చారో చెప్పాలన్నారు. ముందస్తు ఎన్నికలు వస్తాయనే భయంతో ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు పాత వాగ్ధానాలతో పబ్బం గడుపుతున్నారన్నారు. రాభోయే రోజుల్లో నర్సంపేట గడ్డపై కాశాయ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ యువ నేత గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి చెన్నారావుపేట మాజీ ఎంపిపి గటిక అజయ్‌కుమార్, నాయకులు రేసు శ్రీనివాస్, బాల్నె జగన్, కంబంపాటి ప్రతాప్, దూపటి ఆనంద్, పెద్దపెల్లి నర్సింహరాములు తదితరులు పాల్గొన్నారు.

## వివక్షత పెరుగుతున్న కేంద్రానికి పట్టింపులేదు

### మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు నర్సింగరావు

**చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

దేశంలో రోజు రోజుకు కుల వివక్షత పెరిగిపోతున్నా కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం పట్టింపు లేదని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాదు నర్సింగరావు అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆదివారం మండల కమిటీ అధ్యక్షుడు కడగండ్ల యాకయ్య అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ 75వ స్వాతంత్ర్య వేడుకలు దేశవ్యాప్తంగా ఘనంగా జరుగుతున్నా మరోవైపు దళితులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. ఇటీవలే రాజస్థాన్ రాష్ట్రంలో మంచినీళ్లు తాగేందుకు వెళ్లిన ఓ దళిత విద్యార్థిని టీచర్ దారుణంగా కొట్టడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. అలాగే దేశవ్యాప్తంగా పలు చోట్ల నేటికి వివక్షత కొనసాగుతుందన్నారు. అభివృద్ధిలో ముందున్నాం అందరు సమానం అని చెబుతున్న ప్రధాని మోడి ఆచరణలో మాత్రం విఫలం అవుతున్నారన్నారు. ఆ సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి కోతి విష్ణు జిల్లా కార్యదర్శి కూనమల్ల కమలాకర్, ఆశోద నర్సింగం, ఈద విజేందర్, బక్కి కుమార్, కోడి కృష్ణాకర్, బిక్షపతి తదితరులు ఉన్నారు.



## మానవ మనుగడ కోసం మొక్కలు నాటాలి

**దుగ్గొండి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మానవ మనుగడ కోసం మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్ ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని లక్ష్మిపురం, వెంకటాపురం, గిర్నిబావి గ్రామాల్లో ఆదివారం వజ్రోత్సవాల సందర్భంగా మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా రక్షణగా ట్రీగార్డులను ఏర్పాటు చేయాలన్నారు. మొక్కలను బాగా నాటితే వర్షాలు బాగా కురిసి చెరువులు సమృద్ధిగా నిండి రైతుల పంటలు బాగా పండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హింగోలి రాజేశ్వర్‌రావు, ఎంపిటిసి కొల్లూరి విజయమోహన్‌రావు, ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, సొసైటి చైర్మన్ ఊరటి మైపాల్‌రెడ్డి,



ఉపసర్పంచ్ జయపాల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఏసీ రాజు, సీఏ కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న విగ్రహం ఆవిష్కరణను విజయవంతం చేయాలి



**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని పాఖాల్ రోడ్‌లో గల ఈ నెల 25న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమాన్ని అన్ని బీసీ సంఘాలు, గీత కార్మికులు అధిక సంఖ్యలో హాజరై వియజవంతం చేయాలనఅ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం కమిటీ, నర్సంపేట పట్టణ గౌడ సంఘం కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు. సన్నాహక కమిటీ సమావేశం గౌడ సంఘం భవనంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మాణాలు చేశారు. విగ్రహం ఆవిష్కరణ విజయవంతానికి పట్టణంలో గీత కార్మికులు 300 మందితో ద్విచక్ర వాహనాల ర్యాలీ, మహిళలు బతుకమ్మ బోనాలతో ప్రదర్శన నిర్వహించడ ం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్ఎల్ఏ పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరవుతున్నరన్నారు. ఈ సమావేశంలో సొల్తి సారయ్య గౌడ్, గిరిగాని సాంబయ్య గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, తాళ్లపెల్లి కుమార్ గౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళి గౌడ్, కోల వెంకటేష్ గౌడ్, మద్దెల శ్రీనివాస్ గౌడ్, గండి లింగయ్య గౌడ్, జూలూరి హరిప్రసాద్ గౌడ్, కోయేడి కొమురయ్య గౌడ్, గండి స్వామి గౌడ్, జూలూరి సత్యనారాయణ గౌడ్, తండా శ్రీధర్ గౌడ్, రావుల సారంగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎంపీపీ, జట్పీటీసీ

**కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త** : హైద్రాబాద్ ఔటర్ రింగ్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తులను గమనించిన చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు రంజిత్‌రెడ్డి, కల్లూరు ఎంపీపీ బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్ మానవత్వంతో స్పందించి తక్షణమే హుటాహుటీన వైద్యశాలకు తరలించేందుకు కృషి చేశారు. హైద్రాబాద్‌లో కార్డియాక్ సర్జన్ డాక్టర్ కుటుంబ సభ్యులకు జరిగిన కారు ప్రమాదంలో అప్పుడే అటుగా వెళుతున్న వీరు స్పందించి, వాహనంలో బాధితులను ఆసుపత్రికి తరలించారు.




# దళితుల బ్రతుకులు మార్చే నాయకుడు ఎవరు?

## తెలంగాణా ప్రభుత్వంలో దళితులకు అన్యాయమే

మంగపేట ఆగస్టు21, ప్రభాతవార్త

ఏపార్టీ అధికారంలో ఉన్నా దళితుల బ్రతుకులు మార్చే నాయకుడు కనిపించడం లేదని అనాధిగా దళితులకు అన్యాయమే జరుగుతుందని, తెలంగాణా రాష్ట్రంలో రెండు సార్లు టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినా దళితులకు ఒరిగిందేమీ లేదని కనీసం హక్కులు కూడా సాధించు కోలేక పోతున్నామని మరో విడత పోరాటానికి దళితులు సిద్ధంగా ఉండాలని ఏటూర్నాగారం సబ్డివిజన్ అధ్యక్షులు చిట్యాల రాజేందర్ పిలుపు నిచ్చారు. మంగపేట మండలంలోని రమణక్కపేటలో ఎడిఎస్ఎస్ సమావేశం ఆదివారం జరిగింది, ఈసమావేశంలో రాజేందర్ మాట్లాడుతూ ఏజన్సీ ప్రాంతంలో దళితుల బ్రతుకులు దయనీయంగా మారుతున్నా చూస్తున్నారే తప్ప వారికి న్యాయం చేద్దామనే ఆలోచనలో ఎవరూ లేరని దళితుల బ్రతుకులు మార్చే నాయకుడు ఎవరూ రావడం లేదని, ఈప్రాంతంలో పూర్వం నుండి దళితులు నివశిస్తున్నా కానీ మాదళితులకు గానీ, దళిత నిరుధ్యోగులకు గానీ, సామాన్య ప్రజలకు కూడా ఈప్రాంతంలో న్యాయం జరగడం లేదని ఆయన విమర్శించారు. ఈదేశంలో రాజ్యాంగ బద్దమైన హక్కులు ఏజన్సీ ప్రాంతంలో ఉన్న దళితులకు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ఉధ్యోగుల నోటిఫికేషన్ లో ఏజన్సీ ప్రాంతంలో ఉన్న దళితులకు 15శాతం రిజర్వేషన్ అమలు చేయాలని రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితులకు జరుగు తున్న అన్యాయంపైనా, వివక్షపైనా వచ్చే నెల సెప్టెంబర్లో లోఏజన్సీ దళిత సేవా సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ ఏర్పాటు చేయడం జరుగు తుందని ఏజన్సీ ప్రాంతంలో ఉన్న దళితులు మానవ హక్కుల కోసం ప్రతీ ఒక్కరూ ప్రతీ గ్రామంలో ఉన్న దళితులు కదలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు.



## బృహత్ పల్లె ప్రకృతి పనులను ప్రారంభించిన వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండలం మానాలలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న బృహత్ పల్లె ప్రకృతి వనం పనులను వైస్ ఎంపీపీ పీసరి భూమయ్య స్థానిక సర్పంచ్



అల్లూరి మానస కలిసి ప్రారంభించి మొక్కలు నాటారు. ఆదివారం మానాల గ్రామ శివారులోని నీలగిరి చెట్ల వద్ద పది ఎకరాల్లో ఏర్పాటు చేయనున్న స్థలాలో పనులు ప్రారంభించి ఉపాధిహామీ కూలీలతో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ మాట్లాడుతూ హరిత తెలంగాణానే లక్ష్యంగా సీఎం కేసీఆర్ అటవీ సంపదను పెంపొందించేందుకు పల్లె ప్రకృతి వనాలు దోహదపడుతాయన్నారు. ప్రజలకు ఉపయోగపడే ఉసిరి, సీతాఫలం, నేరెడు తదితర మొక్కలను నాటి సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మొక్కల చుట్టూ ఫెన్సింగ్ను ఏర్పాటుతో పాటు, మేయిన్ గేట్, వాకింగ్ ట్రాక్, ఆట స్థలం ఉండేలా పనులు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బాబు, నాయకులు గోపాడి రవీందర్రెడ్డి, జక్కు మోహన్, కారోబార్ తిరుపతి, ఉపాధిహామీ కూలీలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో హరితహారం

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలోని ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలో



ఆదివారం హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ వసతి గృహంలో మొక్కలు నాటినట్లు సంక్షేమ వసతి గృహాధికారి రవీంద్రస్వామి తెలిపారు. 75వ భారత స్వతంత్ర వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా హరితహారంలో మొక్కలు నాటినట్లు వార్డెన్ రవీంద్రస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.

## ఇరువురు పేద కుటుంబాలకు రూ.10 వేలు సాయం

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి మండలం నక్కలపేట గ్రామానికి చెందిన వేర్వేరు కుటుంబాలకు చెందిన ఇరువురు ఇంటి పెద్దలు అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ



సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా అదే గ్రామానికి చెందిన గంజాయిల చంద్రకాంత్ అనే వ్యక్తి ఒక్కో కుటుంబానికి రూ.5 వేలు నగదు, సామాగ్రిని పంపిణీ చేశారు. నక్కలపేటకు చెందిన అల్లూరి రాజిరెడ్డి అనే వ్యక్తి ఇటీవల మరణించగా మృతుని భార్య లక్ష్మి కూలీపని చేస్తూ కుమారునితో కలిసి గుడిసెలో నివాసం ఉంటుంది. అలాగే నల్ల భూమయ్య అనే వ్యక్తి గతంలో మరణించగా అతని భార్య పుష్పలత కూలీపని చేస్తూ ఇద్దరు పిల్లలను పోషిస్తుంది. వీరి ఆర్థిక ఇబ్బందులు తెలుసుకున్న చంద్రకాంత్ తనవంతుగా రూ.10 వేలు సాయం అందించాలని భావించి ఒక్కో కుటుంబానికి కొంత నగదు, కొంత కిరాణ సామాగ్రిని పంపిణీ చేశారు. అతని వెంట గ్రామానికి చెందిన యువకులు ఉన్నారు.

## వయోవృద్దుల ఆశ్రమంలో మొక్కలు నాటిన ఎంపీపీ పడగల మానస

తంగళపల్లి, ప్రభాతవార్త :

స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా తంగళపల్లి మండలంలోని



మండేపల్లిలో ఉన్న ప్రభుత్వ వయోవృద్దుల ఆశ్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, డిఆర్డీవో మదన్మోహన్లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు వృద్ధాశ్రమంలో మొక్కలు నాటడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణప శివజ్యోతి, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఎంపీవో వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గణప మదన్రెడ్డి, ఉపసర్పంచ్ నాగరాజు, ఏపీవో నాగరాజు, బుస్స లింగం, కిషన్గౌడ్, మోర నిర్మల తదితరులు ఉన్నారు.

## సమ్మునాయక్ మరణం తీరని లోటు

### డా.ఆనంద్ నాయక్

ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :

ములుగు మండలంలోని పతి_త్తపల్లి ఎంపీటీసీ నూనావత్ మహేష్ నాయక్ తండ్రి నూనావత్ సమ్మునాయక్ ఇటీవల అనారోగ్యంతో



మరణించగా ఆయన జ్ఞాపకార్థం ఆదివారం పత్తిపల్లి గ్రామంలో బంజార మహిళ ఎన్జీవోస్ డా. ఆనంద్ నాయక్ ఆధ్వర్యంలో అనాథ పేద పిల్లలకు నోట్ బుక్స్, పెన్ను లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మునాయక్ మరణం తీరని లోటని అన్నారు. పత్తిపల్లి గ్రామాని ్న ఎంతగానో అభివృద్ధి చేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్ము నాయక్ కుమారులు నూనావత్ రమేష్ నాయక్, మహేష్ నాయక్, నాయకులు రవీందర్ నాయక్, జవహర్ లాల్ నాయక్, చిన్న నాయక్, పవన్ నాయక్, దేవెందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బుట్టాయిగూడెంలో మొక్కలు నాటిన సర్పంచ్

కన్నాయిగూడెం, ఆగస్టు 21, ప్రభాతవార్త :



స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం బుట్టాయిగూడెం గ్రామంలో మాస్ ప్లాంటేషన్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కావేరి పద్మచిన్ని కృష్ణ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణ, మావూరి వెంకన్న, కావేరి బక్కయ్య జనగాం మహేష్, జనగాం రవీందర్, కుమ్మరి దుర్గారావు, దేవర సుధాకర్, రాజబాబు పాల్గొన్నారు.

## వైభవంగా ఉట్ల పండుగ వేడుకలు

ధర్మపురి, ప్రభాతవార్త :

ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఇసుక స్థంభం మంటపంలో ఉట్ల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వేళలో దేవాలయం ముందు స్వామివారి ఉత్సవమూర్తులను మంగళ వాయిద్యాలతో ఊరేగింపుగా ఇసుక స్థంభం సమీపాన ఉన్న మంటపం వద్దకు తీసుకువచ్చారు. అనంతరం మంటపంలో స్వామివార్లను ఆశీసునులను చేసి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందే మంటపం పైన ఉట్లను ఏర్పాటు చేయగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులందరూ ఉట్లను కొట్టి ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సంగి సత్తెమ్మ, దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, సూపరిండెంట్ కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వజ్రోత్సవాల్లో భాగంగా హరితహారం

**రాయపర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా ఆదివారం మండల కేంద్రంలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో సర్పంచ్ గారే నర్సయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్ మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో మండల రైతు బందు అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, స్థానిక ఎంపిటిసి ఐత రామ్‌చందర్, ఎంపివో రాంమోహన్, వెటర్నరి డా. శృతి, ఏపీవో కుమార్‌గౌడ్, అధికారులు, గ్రామ పార్టీ అద్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, ప్రధాన కార్యదర్శి చందు రామ్, పార్టీ మండల నాయకులు గజవెల్లి శేఖర్, చందు మల్లేష్, ఉబ్బని సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.





# ఆసరా పించన్ల గుర్తింపు కార్డులు పంపిణీ

## పార్టీలకతీతంగా పారదర్శకంగా ఆసరా పెన్సన్లు రానివారు ఆందోళన చెందకుండా ఆన్‌లైన్ చేసుకోవాలి

## ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

**నడికూడ, ప్రభాతవార్త:**

హన్మకొండ జిల్లా నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో ఎమ్మెల్యే చల్లా దర్మారెడ్డి ఆసరా పెన్షన్ కార్డులు లబ్దిదారులకు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి అద్యక్షతన గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధికారులు ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెలే య్ మాట్లాడుతూ ఆగష్టు 15 స్వాతంత్ర్య వజ్రోత్సవాల సందర్బంగా ఆసరా పెన్సన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 48 మందికి ఇవ్వడం జరుగుతుందని రాని వారు అద్యైర్యపడొద్దని ప్రతి ఒక్కరికి తెలంగాణ ప్రభుత్వం ఇచ్చే ఆసరా పెన్సన్లు పార్టీలకతీతంగా పారదర్శకంగా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆసరా పెన్షన్‌లతో వృద్దుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌ది అన్నారు. 3 సంవత్సరాల క్రితమే 57 సంవత్సరాలు ఉన్న ప్రతి ఒక్కరి పెన్సన్లు ఇస్తామని చెప్పడం జరిగింది కరోనా మహమ్మారి వల్ల ఆర్థిక మాంద్యం ఏర్పడి ఇబ్బందులు ఏర్పడడం ఎదుర్కోవడం జరిగిందన్నారు. కొట్లాడి సాదించుకున్న తెలంగాణలో గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీలకు అతీతంగా పారద్యకంగా పెన్సన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.

అర్హులందరికి ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందివ్వడమే లక్ష్యంగా అన్ని వర్గాల ప్రజల అబివృద్దే ద్యేయంగా తెరాస ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పెన్సన్ రాని వారు ఆందోళన చెందవద్దని అర్హులైన ప్రతీ ఒక్కరు ఆన్‌లైన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మచ్చ అనసూర్య, జెడ్పీటిసి కోడెపాక సుమలత, వైస్ ఎంపిపి చందా కుమారస్వామి టీఆర్‌ఎస్ పార్టీ మండల అద్యక్షుడు దుర్శెట్టి చంద్రమౌళి, ప్రదాన కార్యదర్శి గణపతిరెడ్డి, సొసైటి చైర్మన్ లింగమూర్తి, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, ఎంపిఓ అప్జల్, గ్రామ కార్యదర్శి, కమిటి సభ్యులు, రైతుబందు, దళితబందు కమిటి సభ్యులు, టీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు. నడికూడ మండల బీజేపి అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆసరా పెన్షన్ కార్డు తీసుకోవడంతో తెలంగాణలో సంక్షేమ పథకాలు పార్టీల బేదం లేకుండా అందరికి అందుతున్నాయని టీఆర్‌ఎస్ నాయకులు కార్యకర్తలు తెలుపుతున్నారు.





# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

వాతావరణ సమతౌల్యత పరిరక్షణ వాతావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ అన్నారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 15వేల మొక్కలు నాటారు. ఈ సందర్బంగా చైర్మన్ రజిని కిషన్ మాట్లాడుతూ స్వాతంత్ర్య వజ్రోత్సవ కార్యక్రమంలో ప్రత్యేకంగా చేపట్టిన కార్యక్రమాలను విజయవంతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ వెంకటస్వామి, వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, పలు వార్డుల కౌన్సిలర్లు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని 11వ వార్డు అంగడిరోడ్డులో గల గిరిజన సొసైటి ఆవరణంలో వార్డు కౌన్సిలర్ గంప సునిత రఘునాధ్‌లు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ శాఖ డైరెక్టర్ గంప రాజేశ్వర్‌రావుగౌడ్, మున్సిపల్ అకౌంట్ ఆఫీసర్ రజిని తదితరులు పాల్గొన్నారు.

### లక్నెపెల్లిలో....

స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా మండలంలోని లక్నెపల్లి గ్రామంలో ఇన్‌చార్జి ఎంపిడివో సునిల్ రాజ్ ఆధ్వర్యంలో ఆదివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత, సర్పంచ్ గొడిశాల రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ పంచాయతీ సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.





# జర్నలిస్టుల ఫ్రీడమ్‌రన్‌లో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి



**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు21, ప్రభాతవార్త:**

వజ్రోత్సవంలో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ర్యాలీని సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం జర్నలిస్టులు నిర్వహిస్తున్న ఫ్రీడమ్ రన్‌లో పాలకుర్తి నుంచి హన్మకొండకు వెళ్లుతున్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల వెలికితీతలో తమదైన శైలిలో పనిచేస్తున్న జర్నలిస్టులు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఫ్రీడం రన్‌కార్యక్రమాన్ని చేయడం అభినందనీయం అన్నారు. అనంతరం సీఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌ఐ శ్రావణ్‌కుమార్, జర్నలిస్టులతో కలిసి పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి చేపూరి వినోద్, జర్నలిస్టులు నాగన్న, తాళ్లపల్లి బాబు, మండల మోహన్, అక్కినపల్లి అంజయ్య, ఉబ్బని మల్లేశం, చిలగాని విజయ్, అర్జున్, బోసుశివ, వంగశ్రీనివాస్, సదానందం, రవి, రాజు, జోసఫ్, రంజిత్, సత్యం, మారపాక శ్రీనివాస్, నిపున్ పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు దీప్తిమాధురి

**గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త**



రా ష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు గూడూరుకు చెందిన చంద్రగిరి దీప్తి మాధురి ఎంపికయ్యారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో 14 సంవత్సరాల లోపు బాలికల షాట్‌పుట్ విభాగంలో ప్రథమస్థానం సాధించిన దీప్తి మాధురిని ఈనెల 24, 25 తేదీల్లో మెదక్‌లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అథ్లెటిక్స్ అసోసియేషన్ ఎంపిక చేసిందని దీప్త తండ్రి, కోచ్ శివకుమార్ తెలిపారు. కాగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన దీప్తిమాధురిని పలువురు అభినందించారు.

# బీసీ సెల్ సహాయ కార్యదర్శిగా అశోక్

**చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**



కాంగ్రెస్ పార్టీ అనుబంధ బీసీ సెల్ మండల సహాయ కార్యదర్శిగా మండలంలోని అక్కల్‌చెడ గ్రామానికి చెందిన ఆకుల అశోక్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్ల రవీందర్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్‌లు ఇతనిని నియమిస్తున న్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. గ్రామస్థాయి నుండి మండల స్థాయి వరకు పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేస్తూ అందరి సహకారంతో పార్టీని భలోపేతం చేస్తామన్నారు. కాగా తనపై నమ్మకంతో మండల సహాయ కార్యదర్శిగా నియమించడం పట్ల అశోక్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి బియ్యం సహాయం

**నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన కోడూరి కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందడంతో ఆ కుటుంబానికి ఒకటో వార్డు సభ్యుడు టిఆర్‌ఎస్ నాయకుడు పరికి నవీన్ 50 కిలోల బియ్యాన్ని అందజేయడంతో పాటు ఆ కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. వీరి వెంట మామిడి వేణు, పొడేటి కిషోర్, కోడూరి శ్రీను, చందు, అజయ్, ఏసేబ్, ఉన్నారు.



# 23న విద్యాసంస్థల బందును విజయవంతం చేయండి

*ధర్మసాగర్, ఆగష్టు 21, ప్రభాతవార్త*

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన దళితులపై కుల వివక్షత దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. ఈ సమాజంలో దళితులుగా పుట్టడమే మాకు శాపమా అని (ఎమ్మెస్పీ) మమాజన సోషలిస్టు పార్టీ హన్మకొండ జిల్లా కో ఇంచార్జ్ గంగారపు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ధర్మసాగర్మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం సమీపంలో మండల ఇంచార్జ్ బొడ్డు శాంతి సాగర్ ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా గంగారపు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలో జలోర్ జిల్లా సూరారం గ్రామంలో ఇటీవల ఇంద్ర కుమార్ మేగవాలు (9) సంవత్సరాలు 3వతరగతి విద్యార్థి దాహం వేస్తే అందుబాటులో ఉన్న నీటి కుండను చూసి నీళ్లు త్రాగుదాం అని ఆ కుండను ముట్టుకోగా నీళ్లు



త్రాగే ప్రయత్నం చేస్తుండగా అది సూచిన అగ్ర కులానికి చెందిన చైలు సింగ్ అనే ఉపాధ్యాయుడు తన కోసం ప్రత్యేకంగా పెట్టుకున్న నీళ్లను అంటరాని వాడు నీళ్లు త్రాగుతాడా అని ఆగ్రహంతో ఇంద్ర కుమార్ అనే అభం శుభం తెలియని పసి బాలుణ్ణి అత్యంత దారుణంగా కొట్టి గాయపరిచాడని, ఆ దెబ్బలకు తట్టుకోలేని ఆ బాలుడు అపస్మారక స్థితిలోకి వెళ్లి దాదాపుగా 15 రోజులుగా చికితనస పొందుతూ ఈ నెల 13న మరణించాడని అందుకు నిరసణగా మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈ నెల 23న దేశ వ్యాప్తంగా జరుగు విద్యాసంస్థల బంధు నిర్వ హించడం జరుగుతుందని ధర్మసాగర్ మండల కేంద్రంలో ఎమ్మార్పిఎస్, ఎమ్మెస్పీ అనుబంధు సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరుగు విద్యా సంస్థల బంధులో ప్రతి గ్రామం నుంచి పార్టీలక తీతంగా పాల్గొని బంధును విజయవంతం చేయాలని కోరారు. బొల్లం సాంబరాజు, సీపీఎం మండల నాయకులు పాల్గొని తమ పార్టీ తరుపున 23న దేశ వ్యాప్తంగా జరుగు బందుకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈసమావేశంలో కొట్టే శివ ఎమ్మార్పిఎస్ మండల కో ఇంచార్జ్ కొట్టే కళ్యాన్, మండల నాయకులు, చిలుక రాజు, మండల నాయకులు, చిలుక భరత్ కుమార్, మాచర్ల బాబు కొట్టే సునీల్, బొడ్డు ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎల్.ఎస్ కేర్, డయాగ్నోస్టిక్ పిల్లల ఆస్పత్రిని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

*పోచమ్మమైదానం, ఆగష్టు 21, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్ పోచమ్మమైదానంలోని 80 ఫీట్రోడ్లో డాక్టర్ బైరి లక్ష్మినారాయణ నూతనంగా బీఎల్ఎన్ కేర్ డయాగ్నోస్టిక్ 24 గంటలు ఆస్పత్రిని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, వర్ధన్నపేట జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, కడియం శ్రీహరి, జ్యోతి ప్రజ్వలన చేసి ఆస్పత్రిలోని వివిధ ఆపరేషన్ గదులను రిబ్బన్ కట్చేసి వైభవంగా ప్రారంభించడం జరిగింది. ఈ ప్రారంబోత్సవ కార్యక్రమంలో కుడాచైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, కాకతీయ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ దివెల్ల మోహన్ దాస్ దంపతులు పరకాల ఏసీపీ శివరామయ్య, డాక్టర్ ప్రమీల డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ రమాదేవి, డాక్టర్ మల్లేశం దంపతులు పాల్గొన్నారు. అనంతరం డాక్టర్ బైరి లక్ష్మినారాయణ మాట్లాడుతూ హైదరాబాద్లోని కార్పోరేట్ ఆస్పత్రులకు దీటుగా ఈ ఆస్పత్రిలో ప్రజలకు అత్యా ధునిక సదుపాయాలతో వైద్య సేవలను అందిస్తూనే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా న్యాయమైన వైద్య సేవలను అందిస్తూనే సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా న్యాయమైన వైద్య రుసుము లుంటాయని, ముఖ్యంగా 24 గంటలు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం మా కర్తవ్యంగా భావిస్తామని ఆయన తెలిపారు. కార్పోరేటర్లు బస్వారాజు కుమారస్వామి, సురేష్ కుమార్ జోషి, కావటి కవిత రాజుయాదవ్, ఎండీ



ఫుర్కాన్, పోశాల పద్మ స్వామి గౌడ్, 22వ డివిజన్ ఇంచార్జ్ మావురపు గీత విజయ్భాస్కర్ రెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయుల అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి ప్రకాష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, గణపతి, టీఆర్ఎస్ నాయకులు ఆసిఫ్, శ్రీధర్, జూపాక సురేష్, ప్రమోద్, ప్రముఖ వైద్య నిపుణులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సుబేదారి ఇన్స్పెక్టర్గా ఎమ్.ఎ సుకూర్

*వరంగల్ క్రైమ్, ఆగష్టు 21, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ కమీషనరేట్ పరిధిలోని హన్మకొండ జిల్లా సుబేదారి పోలీస్టేషన్ ఇన్స్పెక్టర్గా ఎమ్. ఎ సుకూర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఖమ్మంలోని పలు స్టేషన్లలో పదిహేడు సంవత్సరాలు విధులు నిర్వహించిన అనంతరం మామునూర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్లో ఒక సంవత్సరం విధులు నిర్వహించారు. సాధారణ బదిలీల్లో భాగంగా సుబేధారి ఇన్స్పెక్టర్గా బాధ్యతలు చేపట్టిన అంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా ఏదైనా స్టేషన్ ఏదైనా ప్రజా సేవలో విధానం మారదన్నారు. ఎక్కడైనా లా అండ్ ఆర్డర్ విషయంలో ఉన్నతాధికారులు, ప్రజల మన్ననలు పొందేలా నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ను, మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకంటి రేణుక, మండల అధ్యక్షురాలు మంగ, మంజుల, వీకు, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన తూర్పు ఎమ్మెల్యే

*పోచమ్మమైదానం, ఆగష్టు 21, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మహానగరం తూర్పు నియోజక వర్గానికి చెందిన బీజేపి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పాక సుధాకర్ సోదరుడైన పాక మంజుల లక్ష్మణ్ల ఏకైక కూతురు రమ్య కౌశిక్ కుమార్ వివాహ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు కార్పోరేటర్లు, జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక మాధ్యమంలో వేధిస్తున్న వ్యక్తి అరెస్టు

### -ఇంతేజార్ ఇన్స్పెక్టర్ డి.మల్లేష్ యాదవ్

*వరంగల్ క్రైమ్, ఆగష్టు 21, ప్రభాతవార్త*

సామాజిక మాధ్యమం ద్వారా నకిలీ అకౌంట్తో మహిళలను వేధిస్తున్న వ్యక్తిని అరెస్టుచేసినట్లు ఇంతేజార్గంజ్ ఇన్స్పెక్టర్ డి.మల్లేష్ యాదవ్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడిస్తూ ఇంతేజార్గంజ్ పోలీస్టేషన్ పరిధిలోని గిర్మాజ్పేట ప్రాంతానికి చెందిన ఓ మహిళకి నకిలీ ఇన్స్టాగ్రామ్ అకౌంట్తో అమ్మయిలతో



పాటు స్నేహితులకు బంధువులకి అసభ్య సందేశాలు పంపిస్తూ, ఆకాశ రామన్న ఉత్తరాలతో బెదిరింపులకి పాల్పడుతున్నారన్న అంశాలతో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వరంగల్ సైబర్ క్రైమ్ టీమ్ సంయుక్తంగా సదరు వ్యక్తి వర్ధన్నపేట మండలం సింగారం గ్రామానికి చెందిన కలకోట్ల రాజేష్గా గుర్తించామన్నారు .ఆదివారం అరెస్టు చేసి శాఖాపరమైన కేసులు నమోదు చేసి రిమాండ్కు పంపినట్లు వివరించారు. అదే విధంగా సోషల్ మీడియా పట్ల యువతీ, యువకులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అనవసరంగా లైక్లు, షేర్స్ ఫ్రెండ్స్ రిక్వెస్టులు చేయకూడదని సూచించారు. ఈ కేసులో ప్రతిభ కనబర్చిన తనతోపాటు, సైబర్ క్రైం ఇన్స్పెక్టర్ జనార్ధన్ రెడ్డి, ఎస్సై నాగరాజు, పీసీఓలు రాజు సంతోష్, సాజిద్, శిలని వరంగల్ ఏసీపీ గిరికుమార్ కల్కోట అభినందించారన్నారు.




# కొండా దంపతుల ఆధ్వర్యంలో వధూవరులకు పట్టు వస్త్రాలు బహూకరణ

*పోచమ్మమైదానం, ఆగష్టు 21, ప్రభాతవార్త*



కాంగ్రెస్ నాయకులు విలాసాగరం శ్రీనివాస్, సీతీమహాలక్ష్మి వారి ఇంట్లో జరిగే కళ్యాణ మహోత్సవానికి పేదల ఆశా కిరణం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు, మాజీ మంత్రి కొండా సురేఖలను ముఖ్య అతిథులుగా ఆహ్వానించగా వారి ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు సూచన మేరకు అన్నపూర్ణ పరపతి సంఘంలో జరిగిన చందన, నిర్మల్ గౌడ్ వివాహానికి జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మడిపల్లి కృష్ణగౌడ్ హాజరై పదివేల రూపాయలను కానుకగా ఇవ్వడంతో పాటు వధూవరులకు నూతన పట్టు వస్త్రాలను బహూకరించి కొండా దంపతుల తరుపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ దంపతులు, నూతన వధూవరులు కొండా దంపతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలోమంథని సునీత, శ్రీలత కురిమిళ్ళ సంపత్ పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గాన్ని సన్మానించిన మంత్రి

### -క్యాంప్కార్యాలయంలో సన్మాన కార్యక్రమం

*హన్మకొండ, ఆగష్టు 21, ప్రభాతవార్త*



నవ తెలంగాణ దయన్న వికలాంగుల సేవా సమితి పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన నూతన కార్యవర్గ సభ్యులను శనివారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో నవతెలంగాణ వికలాంగు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎండీ అజీమ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శాలువాలతో సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మానం పొందిన వారిలో అధ్యక్షులు అంజయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల సత్యనారాయణ, జనరల్ సెక్రటరీలు ఎల్లయ్య, శ్రీను, మహిళ వర్కింగ్ ప్రెసిడెంట్ జూకంటి రేణుక, మండల అధ్యక్షురాలు మంగ, మంజుల, వీకు, శంకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు సభకు తరలి వెళ్లిన బీజేపి నాయకులు

### - ఎమ్మెల్యే సీటు మాదే : బీజేపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు గిట్ల లింగయ్య

*ఎల్కతుర్తి, ఆగష్టు 21, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు గిట్ల లింగయ్య మాజీ సర్పంచ్ మాట్లాడుతూ మునుగోడు సభకు వెళ్తూ బై ఎలక్షన్లో బీజేపి జెండా ఎగురవేస్తామని కోమటి రెడ్డి రాజగోపాల్ రాధిక మెజార్టీతో గెలుస్తారన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో కుటుంబ పాలన ఉందని కుటుంబ పాలనకు మునుగోడు ఓటర్లుచరమగీతం పాడుతారని ఈ సందర్భంగా అన్నారు. దళితులకు మూడెకరాల భూమి దళితుడే ముఖ్యమంత్రి అన్న కేసీఆర్ మాటలను అమ్ముకొని పరిపాలన చేస్తున్నాడని ఈ సందర్భంగా గిట్ల లింగయ్య అన్నారు.




# హామీలను నెరవేర్చకుండా సిఎం మోసం చేశారు

## డిమాండ్లు నెరవేర్చకుంటే పోరాటం ఉధృతం

## జిల్లా విఆర్ఏల జాక్ ఛైర్మన్ పకిడే రాజయ్య

కాటారం/మల్హర్‌రావు/మహముత్తారం, ప్రభాతవార్త

నిండు అసెంబ్లీలో తెలంగాణ సిఎం కేసిఆర్ విఆర్ఏలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేశారని జయశంకర్ భూపాలపల్లి జిల్లా విఆర్ఏల జాక్ ఛైర్మన్ పకిడే రాజయ్య అన్నారు. ఆదివారం కాటారం, మల్హర్‌రావు, మహముత్తారం మండలాల్లో గత 28రోజులుగా కొనసాగుతున్న విఆర్ఏల దీక్ష శిబిరాన్ని వారు సందర్శించారు. సమ్మెలో భాగంగా విఆర్ఏలు భిక్షాటన కార్యక్రమం నిర్వహించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గత 28రోజులుగా సమ్మె చేస్తున్నా కేసిఆర్‌కు చీమ కుట్టినట్లైనా లేదని విమర్శించారు. విఆర్ఏలకు పే స్కేల్ జీఓను విడుదల చేసి అర్హులైన వారికి పదోన్నతులు, 55సంవత్సరాలు పైబడిన వారికి వారసత్వ ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఇప్పటికైనా విఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేకుంటే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో విఆర్ఏల జాక్ కో-ఛైర్మన్ బందెల జితేందర్, జనరల్ సెక్రటరీ తరాల రమేష్, కన్వీనర్ ఏనుగు రాజబాబు, కో-కన్వీనర్లు లేళ్ల సతీష్, బొడ్డు సతీష్, ఆయా మండలాల ఛైర్మన్లు, కో-చైర్మన్‌లు, ప్రధాన కార్యదర్శులు, కన్వీనర్లు, విఆర్ఏలు కరుణాకర్, రవీందర్, వెంకటేష్, పవన్, దుర్గయ్య, రాజు పాల్గొన్నారు.





# ములుగుపల్లిలో వనమహోత్సవ వేడుకలు



మహముత్తారం, ఆగష్టు 21, ప్రభాతవార్త

75వ భారత వజ్రోత్సవ వేడుకలు ముగింపు కార్యక్రమంలో భాగంగా మహముత్తారం మండలంలోని ములుగుపల్లిలో సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంపత్, టిఏ, సీనియర్ మేట్లు మరియు పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పోడు భూములకు పట్టాలివ్వాలి..

## -ప్రజా సంఘాల డిమాండ్



మల్హర్‌రావు, ఆగష్టు 21, ప్రభాతవార్త

అనేక ఏండ్లుగా సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టా పాసు పుస్తకాలు ఇవ్వాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కొయ్యూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కాటారం సబ్ డివిజన్ పరిధిలోని ఆయా మండలాల్లో అనేక సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్న పోడు రైతులకు పట్టాలు పంపిణీ చేయాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు పోడు రైతులకు పట్టాలు అందజేస్తామని హామీ ఇచ్చి వాటిని నెరవేర్చడంలో విఫలం అయ్యారని పేర్కొన్నారు. ఈనెల 25వ తేదిన మహదేవపూర్ అటవీశాఖ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేసేందుకు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని పోడు రైతులందరూ తరలి వచ్చి ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. పోడు వ్యవసాయదారులపై ఫారెస్టు అధికారుల దాడులు, పోలీసుల అక్రమ కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేస్తున్నారని, గతంలో పెట్టిన కేసులను విరమించుకుని పోడు రైతులకు రక్షణ కల్పించాలన్నారు. ఈసమావేశంలో మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు మడే కుమార్, ఆదివాసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్, యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు, సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు పొన్నాల కుమార్, తుడుందెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దం లచ్చన్న, సిపిఐ నాయకులు యాశాడపు రాజయ్య, మాలభేరి నాయకులు గద్దం సమ్మరాజు, చేద కిష్టయ్య, చంద్రయ్య, కొమురంభీం యూత్ నాయకులు రవితేజ, ఆరవెండి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా సభకు తరలిన బిజేపి నాయకులు



కాటారం, ఆగష్టు 21, ప్రభాతవార్త

కాటారం మండల నుండి మునుగోడులో జరిగే అమిత్ షా సభకు రాష్ట్ర బిజేపి నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. వెళ్లిన వారిలో బిజేపి జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, ఓబిసీ మోర్చా మండల అధ్యక్షుడు జిల్లాల శ్రీశైలం, మైనార్టీ మోర్చ మండల అధ్యక్షుడు ఎస్‌కె వస్తాద్, కాటారం పట్టణ యూత్ అధ్యక్షుడు జాడి లక్ష్మణ్, బౌతు రవి తదితరులు సభకు తరలి వెళ్లారు.

# ఆదివాసీలపై దాడి హేయం..

## దాడులు ఆపకుంటే మరో పోరాటానికి సిద్ధం

మల్హర్‌రావు, ఆగష్టు 21, ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండలంలోని ఉయ్యాలబాడవ గ్రామంలో ఆదివాసీలపై ఈనెల 17న బావోజీతండా, పెద్దతండా తదితర గ్రామాల్లోని లంబాడీలు చేసిన దాడి హేయమైన చర్య అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు మడే కుమార్, ప్రధాన కార్యదర్శి గుంటి రమేష్ అన్నారు. ఆదివారం కొయ్యూరు ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీల భూములను అక్రమంగా సాగు చేస్తున్న లంబాడీలను వెళ్లకుండా ఆపిన ఆదివాసీలపై మూకుమ్మడిగా దాడులు చేసి మహిళలను, చిన్నారులపై విచక్షణ రహితంగా దాడి చేయడం సరికాదని దాడిని తీవ్రంగా ఖండించారు. అదేవిధంగా ములుగు జిల్లాలోని వెంకటాపురం మండలంలోని కొమురంభీం కాలనీలో ఆదివాసీలపై ఫారెస్టు అధికారులు, మరోవైపు గిరిజనేతరులు దాడులు చేస్తున్నారని తెలిపారు.



ఇంత జరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఇకనైనా దాడులు ఆపకుంటే ఆదివాసీలు మరో పోరాటానికి సైతం సిద్ధం అవుతామని తెలిపారు. ఇప్పటికైనా దాడులు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈసమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు గద్దం లచ్చన్న, తుడుందెబ్బ నాయకులు చేద కిష్టయ్య, కొమురంభీం యూత్ నాయకులు రవితేజ, అరవెండి కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ సన్నిధిలో హరితహారం



మహదేవపూర్, ఆగష్టు 21, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి సన్నిధిలో ఏర్పాటు చేసిన హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. స్వాతంత్య్ర వజ్రోత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చేపట్టిన హరిహారం కార్యక్రమాన్ని ఎంపిపి బి.రాణిబాయి-రామారావు మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, రేంజర్ కమల, ఎంపిటీసీ మమత-నాగరాజు, సర్పంచ్ వసంత-మోహన్ రెడ్డి, ఉపాధి హామీ ఏపిఓ రమేష్, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్హర్‌లో ఘనంగా వన మహోత్సవం

మల్హర్‌రావు, ఆగష్టు 21, ప్రభాతవార్త



వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండలకేంద్రమైన తాడిచర్లతో పాటు మల్లారం, వల్లెంకుంట, కొయ్యూరు, ఎడ్లపల్లి, దుబ్బపేట, నాచారం తదితర గ్రామాల్లో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఎంపిడిఓ నర్సింహామూర్తితో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు పలు మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు సుంకరి సత్యనారాయణ, గోనె పద్మ-శ్రీనివాస రావు, శనిగరం రమేష్, లింగమూర్తి, స్వరూప, ప్రమీల, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# అటవీ గ్రామాల్లో మాస్ ప్లాంటేషన్

పలిమెల, ఆగష్టు 21, ప్రభాతవార్త



పలిమెల మండలంలోని దమ్మూర్, బూర్గుగూడెం గ్రామాలతో పాటు అన్ని గ్రామాలలో ఆదివారం 75వ భారత వజ్రోత్సవ వేడుకలు ముగింపు కార్యక్రమాల్లో భాగంగా మాస్ ప్లాంటేషన్‌ను నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ ప్రకాష్ రెడ్డి, సర్పంచ్‌లు మడే మక్కమ్మ, జవ్వాజి పుష్పలత, బొచ్చు శ్రీనివాస్, ఆలం సత్యం, బీడెం నాగయ్య, జనగామ సమ్మక్క, తోట రమాదేవి, రేగా నరేష్, ఏపిఓ సునీత, ఈసీ శ్రీకాంత్, టిఏ సాంబశివ, మధూకర్, పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, మదన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు మట్టి చంద్రయ్య,, కారోబార్ మట్టి చంద్రయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# ఘనంగా 75వ వజ్రోత్సవ వేడుకలు

## జిల్లా రైతుబంధు కో-ఆర్డినేటర్ హింగే మహేందర్



**రేగొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త**
75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సిఎం కేసిఆర్, రైతుబంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే గండ్ర ఆదేశాల మేరకు వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా రైతుబంధు సమితి జిల్లా కో-ఆర్డినేటర్ హింగే మహేందర్ జీ పాల్గొన్నారు. ఈసందర్భంగా రేగొండ మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో స్వయంగా మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో జెడ్పీ కో-ఆప్షన్ సభ్యులు ఎండి రహీమ్, కొడవటంచ, పెద్దంపల్లి సర్పంచ్‌లు పబ్బ శ్రీనివాస్, పసుల రత్నాకర్, కొడవటంచ ఆలయ ఛైర్మన్ మాదాడి అనిత-రత్నాకర్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ సామల పాపిరెడ్డి, మాజీ ఎంపిటీసీ పట్టెం శంకర్, రైతుబంధు సమితి నాయకులు సంధ్య-రవీందర్, సోమిడి మోహన్ రావు, సదానందం, రావుల రమేష్, రావుల తిరుపతి, ఆలయ డైరెక్టర్ పోగు సుమన్, తీగల రమేష్, తీగల లింగమూర్తి, రైతులు గైని కుమార స్వామి, యూత్ నాయకులు భిక్షపతి, ఎడ్ల అనూష్ రెడ్డి, అంజి, అజయ్, గాజర్ల వెంకటేష్, ఏఈఓ వెంగల రణధీర్, పిహెచ్‌సీ సిబ్బంది బొందయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఏర్పాటు



**కాటారం, ఆగష్టు 21, ప్రభాతవార్త**
కాటారం మండలకేంద్రంలోని గారెపల్లిలో గల శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం పునర్నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈమేరకు గ్రామస్థులంతా కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని తీర్మాణించుకున్నారు. ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షునిగా కొట్టె శంకరయ్య, ఉపాధ్యక్షులుగా తోట జనార్ధన్, కొట్టె శ్రీహరి, తోట వెంకటస్వామి, గౌరవ అధ్యక్షులుగా పుల్లూరి రాజేశ్వర్ రావు, బచ్చు అశోక్, గౌరోజు పెద్ద రామన్న, తోట రాధమ్మ, ప్రధాన కార్యదర్శులుగా పసుల రామచంద్రం, జక్కు మొగిలి, సంయుక్త కార్యదర్శులుగా చీమల సత్యం, గౌరోజు చిన్న రామన్న, సింగనవేణి గట్టయ్య, చేకూర్తి జల్మయ్య, కోశాధికారులుగా అదువాల లక్ష్మణ్, తోట రాజు, ప్రచార కార్యదర్శిగా అల్లాడి శ్రీనివాస్ తదితరులు నియమించుకున్నట్లు తెలిపారు.

# శుభకార్యాల్లో పాల్గొన్న ఎంపిపి దంపతులు

**మహదేవపూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త**
మహదేవపూర్ మండలంలో ఆదివారం జరిగిన పలు శుభకార్యాల్లో ఎంపిపి బి.రాణిబాయి-రామారావు పాల్గొని ఆశీర్వదింపజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మండలకేంద్రంలోని శివాలయంలో బుద్ద మహేష్ దంపతులు ఏర్పాటు చేసిన దోతి కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. వాసవి నగర్‌లో వీరగంటి రాము వేదశ్రీ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. కాళేశ్వరం వార్డు సభ్యులు శ్రీకాంత్ వివాహ నిశ్చితార్థంలో పాల్గొని, శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి సన్నిధిలో జరిగిన కీర్తి లావణ్య శంకరయ్య దంపతుల కూతురు స్వాతి కార్తీక్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.



ఈకార్యక్రమంలో వారివెంట స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# దేశ భక్తిని పెంపొందించుకోవాలి..

## వజ్రోత్సవ వేడుకల్లో మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, అధికారులు - ముగిసిన 75వ వజ్రోత్సవ వేడుకలు



**కాటారం, ఆగష్టు 21, ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరూ దేశ భక్తిని పెంపొందించుకోవాలని కాటారం సర్పంచ్ తోట రాధమ్మ అన్నారు. ఆదివారం కాటారం మండలకేంద్రంలోని మంథని రహదారి పక్కన భారత దేశ 75వ వజ్రోత్సవాల ముగింపు కార్యక్రమాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కాటారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ తోట రాధమ్మ అధ్యక్షతన హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు.

అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ముగింపు వేడుకలను సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం రోడ్డు వెంట మొక్కలను నాటింపజేశారు. ఈకార్యక్రమంలో యంపిటీసీ తోట జనార్ధన్, ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, సబ్ డిఎఫ్ఓ వజ్రారెడ్డి, ఇంచార్జ్ యంపిడిఓ, యంపిఓ యం.మల్లిఖార్జున్ రెడ్డి,కాటారం రేంజ్ అధికారిణీ జాడీ స్వాతి, డిఆర్ఓలు విష్ణుప్రియ, మధుబాబు, ఏపిఓ ఎన్.వెంకన్న, టిఏ మనోజ్, వార్డు సభ్యులు బుర్ర లక్ష్మణ్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి షగీర్ ఖాన్, ఫీల్డ్ అసిస్టెంట్లు రాజమణి, రాజేష్ మరియు ఐకెపి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన మాజీ సర్పంచ్ దంపతులు



**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**
పట్టణానికి చెందిన మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి రమేష్ దంపతులు టిఆర్ఎస్ పార్టీ నుంచి రేవూరి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో ఆదివారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆమెతో పాటు టిఆర్ఎస్ పట్టణ మహిళా ప్రధాన కార్యదర్శి చింతం విజయరాణి, ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి చంద స్రవంతి, బైరు లావణ్య, బైరు సుధాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా మెడికల్ అసోసియేషన్ కోశాధికారి మేడిశెట్టి శ్రీనివాస్, గద్దెల శంకర్‌లు పార్టీలో చేరగా రేవూరి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువ నాయకుడు రాణా ప్రతాప్‌రెడ్డి, గటిక అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులలో దేశభక్తి ప్రేరణని పెంపొందించాలి

## గాంధీ సినిమా వీక్షణకు వివిధ పాఠశాలల విద్యార్థులు



**రేగొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త**
భారత స్వతంత్ర ఉత్సవాలలో భాగంగా జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసిన గాంధీ సినిమా వీక్షన కార్యక్రమంలో రేగొండ మండలంలోని బాగిర్తపేట, తిరుమలగిరి, గోరి కొత్తపల్లి, జగ్గయ్యపేట ఉన్నత పాఠశాల విద్యార్థులందరూ గాంధీ సినిమా చూసినట్లు తెలిపారు. ఒక మంచి ఉద్దేశ్యంతో గాంధీ సినిమా వీక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ వారు విద్యార్థులకు కల్పించడం ఆనందంగా ఉందని విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజేదర్, పిఆర్‌టియు మండల ప్రధాన కార్యదర్శి సూదం సాంభమూర్తి, సెక్టోరియల్ అధికారులు లక్ష్మణ్, కిషన్ రావు, కరుణాకర్, కృష్ణమోహన్, శనిగరం భద్రయ్య, ఉపాధ్యాయులు సూదమల్ల మురళి, గోవర్ధన శ్రీనివాస చారి, కుక్కల రమేష్, సతీష్ తదితరులు సినిమా వీక్షణలో పాల్గొన్నారు.

# లింగగిరిలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



**చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**
మండలంలోని లింగగిరి గ్రామంలోని లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం వద్ద పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నిర్వహించారు. నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1990-91 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులంతా ఒక చోట కలుసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని పాఠశాలలో చదివిన నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. అలాగే నాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను వేదికపై పిలిచి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దొడ్డ విజయ్‌కుమార్, మహ్మద్ హైపర్, శ్రీనివాస్, ఇమ్మడి మధు, కోటేశ్వర్ తదితరులు ఉన్నారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన దొంతి

**నెక్కొండ, ఆగస్టు 21, ప్రభృతవార్త**
మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన ఎన్‌రెడ్డి రాజిరెడ్డి బుచ్చిరెడ్డి తల్లి శశిరేఖ అనారోగ్యంతో మృతిచెందగా దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించికుటుంబసభ్యులను పరామర్శించి ఎఐసిసి సభ్యులు నర్సంపేట మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, పిసిసి సభ్యులు రంజిత్‌రెడ్డి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు జైలక్ష్మణ్, మండల కాంగ్రెస్ నాయకులు ఈదునూరి సాయికృష్ణవ వార్డు సభ్యులు పొలిశెట్టి భానుప్రకాష్ కాంగ్రెస్ నాయకులు బండి శివకుమార్, చిలూరి కార్తిక్ బక్కి నరేష్, మాదారపు మహేందర్, మాజీ సర్పంచ్ దాసరి స్వామి, కంది నరసింహారెడ్డి, మెత్తిపల్లి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారి ప్రియాన్స్‌ను ఆశీర్వదించిన మదన్‌లాల్

**వైరా, ఆగస్ట్ 21, ప్రభాతవార్త:**
వైరా శాంతినగర్ మిట్టపల్లి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో భారత్ టుడే ఛానల్ టివి రిపోర్టర్ సత్తెనపల్లి లక్ష్మణాచారి, ఉమారాణి దంపతుల కుమాఉడు చిన్నారి ప్రియాన్స్ అన్నప్రాసన వేడుక కార్యక్రమానికి వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ హాజరై చిన్నారి ప్రియాన్స్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న హరిసింగ్ నాయక్

*గార్ల, ఆగష్టు21 ప్రభాతవార్త:*

ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ గన్‌మెన్ మూడ్ సీతారాంనాయక్ దంపతులు మండల కేంద్రంలో నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బాణోత్ హరిసింగ్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈసందర్బంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి దంపతులు మూడ్ సీతారాంనాయక్, సరిత దంపతులు, పిల్లలను దీవించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తెరాస మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి పానుగంటి రాధాకృష్ణ, మండల ఎంపిటిసీ ఫోరం అద్యక్షులు శీలంశెట్టి రమేష్, మండల సర్పంచ్‌ల సంఘం అద్యక్షులు ధరావత్ సక్రునాయక్, మండల కోఆప్షన్ సభ్యులు ఖధీర్‌బాబా, బయ్యారం మండల తెరాస అద్యక్షులు, వైస్‌ఎంపిపి తాతాగణేష్, ప్రధాన కార్యదర్శి బత్తిని రామ్మూర్తి, బయ్యారం పిఏసిఎస్ వైస్‌చైర్మన్ గంగుల సత్యనారాయణ, ఇల్లందు మున్సిపాలిటి వైస్‌చైర్మన్ జానీ, మండల జిల్లా నాయకులు పరుచూరి వెంకటేశ్వరరావు, యలమద్దిరవి, లాల్‌సింగ్‌నాయక్, ఆత్మకమిటి సభ్యులు మందనపు భాస్కర్‌రావు, తోటకొండల్‌రావు, పల్లెబోయిన లింగయ్య, మాలోత్ రమేష్, గాజులగణేష్, నియోజక వర్గ సోషల్‌మీడియా ప్రతినిధులు గిన్నారపు రాజేష్ సనరాజేష్, వల్లపుదాసు వెంకటేశ్వర్లు, పరిశికరాజు, యాదవసంఘం జిల్లా అద్యక్షులు సూత్రపురాజు, వివిధ రాజకీయపార్టిల నాయకులు, ప్రముఖులు, నాయకులు, తదితరులున్నారు.



# కాలుష్య రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

*గార్ల, ఆగష్టు21 ప్రభాతవార్త:*

ప్రతిఒక్కరు మొక్కలు నాటిని మొక్కలను రక్షించుకొని కాలుష్య రహిత సమాజ నిర్మాణం భాగస్వాములు కావాలని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ అన్నారు. స్వతంత్ర భారత ద్విసప్తాహ వజ్రోత్సవంలో సందర్బంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు హరితహారంలో భాగంగా మేజర్ గ్రామపంచాయితీ, పోచారం, గోపాలపురం పంచాయితీలలో ఆదివారం ఆమే ముఖ్యఅతిధిగా పాల్గొని మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, భూక్య మోతిలాల్, భూక్య భారతి, అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు మానవ కోటి జావరాశులకు ప్రాణవాయువును అందిస్తు, కాలుష్యం నుండి మానవులను కాపాడుతున్న చెట్లను బ్రతికించుకోవాల్సిన బాధ్యత మనందరిదన్నారు. ప్రతి ఒక్కరు నాటిన మొక్కలను రక్షించి భవిష్యత్ తరాలకు కాలుష్య రహిత సమాజాన్ని అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ రవీందర్, మండల ప్రత్యేక అధికారి వెంకటరెడ్డి, మండల పంచాయితీ అధికారి, పంచాయితీ కార్యదర్శి కుమారస్వామి, ఉపసర్పంచ్ కందునూరి ఉమామహేశ్వరావు, వార్డు సభ్యులు పల్లెప ంగు నాగరాజు, ఏపిఓ సజన్‌స్వరూప్, ఉపాధి ఫీల్డ్‌అసిస్టెంట్ మల్లిఖార్జున్‌రావు, సీనియర్‌మేట్ రాజశేఖర్, ఆశావర్కర్లు, అంగన్‌వాడిటీచర్లు, ఉపాధికూలీలు, తదితరులున్నారు.



# వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో ఘనంగా విగ్రహ ప్రతిష్టాపనలు

*ముస్తాబాద్, ప్రభాతవార్త :*

మయండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో శివలింగం, నంది, జంటవాగుల విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా వేద పండితులు మాటూరి హరీశ్వరచారి వైదిక నిర్వహణలో సర్వ దేవతల పూజలు, పూర్ణాహుతి, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఒరుగంటి తిరుపతి, విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ, ఐక్య అధ్యక్షులు నర్మాల సద్గుణచారి, ఒరుగంటి బ్రహ్మచారి, మాజోజు లక్ష్మిరాజం, బంట్రోజు విశ్వనాథం, చింతోజు కిషన్, సభ్యులు పాల్గొన్నారు.

# సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని నరసింహులపల్లె గ్రామంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మంద కనకరాజు అధ్యక్షతన అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సహాయనిధి చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాస గ్రామశాఖ అధ్యక్షులు మంద కనకరాజు, బాలనర్సు, తెరాస నాయకులు దేవరాజ్ బాల్‌రెడ్డి, ఎల్లయ్య, శ్రీను, మల్లయ్య, రఘుపతి, బాలయ్య, రాకేష్, కనకయ్య, రాములు, తిరుపతి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.



# మొక్కలు పర్యావరణానికి ఎంతో దోహదపడతాయి

## -- ఎంపిపి

*వీణవంక, ప్రభాత వార్త:*



మొక్కలు పర్యావరణానికి ఎంతో దోహదపడతాయి ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, ఏఎమ్‌సి చైర్మన్ బాలకిషన్ రావులు అన్నారు. 75వ స్వాతంత్ర్య దిన వజ్రోత్సవ వేడుకలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం చల్లూరు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో గ్రామంలో సామూహికంగా ఎంపిపి, మార్కెట్ చైర్మన్, ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్, సర్పంచ్ జ్యోతి రమేష్, ఎంపిటిసి సవిత మల్లయ్యతో పాటు గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటారు.

# టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గెల్లు జన్మదిన వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంలో టిఆర్ఎస్వీ నాయకుడు మ్యాడగోని భరత్ ఆధ్వర్యంలో ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిఆర్ఎస్వీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్, శ్రావణ్, శ్రీను, సందీప్‌తో పాటు పాల్గొన్నారు.

# వడ్డేకొత్తపల్లి తాత్కాలిక సర్పంచ్‌గా శ్రీనివాస్

*పెద్దవంగర,ఆగస్టు 21,ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని వడ్డేకొత్తపల్లి గ్రామ పంచాయితీకి తాత్కాలిక సర్పంచ్‌గా కొనసాగించాలని ఉపసర్పంచ్ మొర్రిగాడుదుల శ్రీనివాస్‌కు గౌడ్‌కు జిల్లా పంచాయితీ అధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.వడ్డేకొత్తపల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ నెమురుగోమ్ముల ప్రవీణ్ రావు ఆగష్టు 05,2022 నుండి నవంబర్ 05,2022 వరకు తన వ్యక్తిగత పనులపై యునైటెడ్ స్టేట్ ఆఫ్ అమెరికాకు వెళ్లారని తెలిపారు.ప్రస్తుతం ఉన్నతాది .కారులు తాత్కాలిక సర్పంచ్‌గా కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేశారు.గ్రామ అభివృద్ధికి వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు సహాకరించాలని కోరారు.

# జర్నలిస్టు సుధాకర్ గౌడ్‌కు అంతిమ వీడ్కోలు

## - నివాళులు అర్పించిన జర్నలిస్టులు తెరాస,కాంగ్రెస్ నాయకులు

*తొర్రూర్,ఆగష్టు 21,ప్రభాతవార్త*

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన ఎచ్ఎంటీవి రిపోర్టర్



సుధాగాని సుధాకర్ గౌడ్ అనారోగ్యంతో అదివారం మరణించగా ఆయన అంత్యక్రియల్లో తొర్రూర్ జడ్పీటిసితోపాటు తెరాస నాయకులు,కాంగ్రెస్ నాయకులు,జర్నలిస్టులు పాల్గొని నివాళులర్పించారు.అతని కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.అతని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసానిచ్చారు.జర్నలిస్టు సుధాకర్ ఆకస్మిక మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూన్నట్లు నాయకులు అన్నారు.

# గండిలచ్చపేటలో మొక్కలు నాటిన సర్పంచ్

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

తంగళపల్లి మండలంలోని గండిలచ్చపేట గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా సర్పంచ్ నీరటి లక్ష్మి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బల్లెపు స్వామి, వైస్ ఎంపీపీ జంగిటి అంజయ్య, తెరాస నాయకులు నీరటి బాబు, బల్లెపు ప్రశాంత్, వార్డు సభ్యులు మరికంటి నారాయణ, కత్తెర పుష్పలత, వేణుగోపాల్‌పూర్ సర్పంచ్ కాయితీ బాలయ్య, పంచాయతీ కార్యదర్శి వెన్నెల జంగ శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఇల్లందులపాడు చెరువులో దూకి వ్యక్తి ఆత్మహత్య





**ఇల్లందురూరల్,ప్రభాతవార్త:**
పట్టణంలోని ఇల్లందులపాడు మంచినీటి చెరువులో కొత్తగూడె పట్టణం,ప్రశాంతినగర్‌కు చెందిన నాగుల్ మీరా(37)దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది.పోలీసుల తెలిపిన ప్రకారం మృతుడి వివరాలు ఇలా ఉన్నాయి,మృతుడు నాగుల్ మీరా ప్యాట్‌లో దొరికిన ఫోన్ నంబర్ ప్రకారం పోలీసులు వివరాలు సేకరించగ అతన కొత్తగూడెం పట్టణ వాసిగా గుర్తించారు.వారి కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వగ మృతుడి భార్య యాకూబీ ఇల్లందుకు వచ్చి అయనను గుర్తించిందని తెలిపారు.మృతుడు తాపీ మేస్త్రీ, టైల ్ వర్క్ చేస్తు జీవన సాగిస్తుంటాడన్నారు.అయితే ఈ నెల 18న ఇంటి వద్ద నుంచి పని ఉందని వచ్చుడన్నారు.అయితే ఎప్పుడు వెళ్ళిన ఇలానే నాలుగైదు రోజుల వరకు వెళ్ళి వస్తుంటాడని తెలిపింది.తన భర్తకు కొంత మతిస్థిమితం సైతం సరిగా ఉండదని తెలిపింది.ఇదిఇలా ఉండగ మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని ధర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజు తెలిపారు.మృతదేహాన్ని పోస్టుమర్టాం నిమిత్తం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఫలించని ఆపరేటర్ కలామ్ ప్రయత న్నం..
చెరువులో దూకి మునిగిపోతున్న వ్యక్తిని కాపాడేందుకు తాను చేసిన ప్రయత్నం ఫలించలేదని అపరేటర్ కలామ్ తెలిపాడు.చచెరువులో దూకేందుకు వచ్చిన నాగుల్ మీరాను మందలించినుట్లు తెలిపాడాడు.చెరువులో రెండు గుమ్మటాలు ఉండగ ఆత్మహత్యకు పాల్పడేందుకు పాత గుమ్మటం వద్దకు వచ్చి దూకేందుకు ప్రయత్నించగ తాను అడ్డుకున్నట్లు తెలిపాడు.అక్కడి నుంచి అయనను వెళ్ళగొట్టినట్లు తెలిపాడు.అయితే వెళ్లిపోతున్నట్లుగా కొంత దూరం వెళ్ళి నేరుగు కొత్త గూమ్మటం వద్దకు దూకేసాడని ఆపరేటర్ తెఇపారు.అప్పటికే నీట మునుగుతున్న అయనను కాపాడేందుకు తన వద్ద ఉన్న కర్రను అందించాన్నారు.మూడుసార్లు నీటమునిగి తరువారత కనిపించలేదన్నారు.ఇక తానే ఏం చేయలేక 100కు డయల్ చేసినట్లు తెలిపారు.వక్త్యి చెరువులో మునిగినట్లు మున్సి పల్ కమిషనర్ విల్స న్,మున్సి పల్ చైర్మన్ దమ్మాపాలటి వెంకటేశ్వరరావులకు సమాచారం అందించామన్నారు.వారు అక్కడి చేరుకోని పరిస్థితని గమనించి గజ ఈతగాళ్ళ సహాయంతో మృతదేహాన్ని బయటికి తీయించారు.ఈ మేరకు అయన చైర్మన్ వెంకటేశ్వర్లు,కమీషనర్ విల్సన్‌లు మాట్లాడుతూ,మంచినీటి చెరువుకావటంతో నీరు కలిషితం అవుతాయన్న ఉద్దేశ్యంతో ఈతగాళ్ళ సహాయంతో తక్షణమే మృతదేహాన్ని బయటికి తీయించామన్నారు.ఇదిఇలా ఉండగ మృతదేహాన్ని వెలికితీసిన గజ ఈతగాళ్ళ రాకేష్,దూర్గ, నర్సి ంహ,సతీష్‌లను అభినందిచారు. వీరి వెంట కౌన్సి లర్లు పద్మ,తార, రవీందర్లు ఉన్నారు.

# కామేపల్లిలో ఘనంగా బోనాల పండుగ



**కామేపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
కామేపల్లిలో బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు.శ్రావణమాసం చివరి ఆదివారం సందర్భంగా శ్రావణమాస బోనాల పండుగను సాంప్రదాయ బద్దంగా,భక్తి శ్రద్దలతో గ్రామస్తులు జరుపుకున్నారు. కామేపల్లి, గోపాలపురం హరిజన,గిరిజన కాలనీల వాసులు, రైతులు, రైతు కూలీలు అనేకమంది మహిళలు బోనాలతో గ్రామపురవీధుల్లో భారీ ప్రదర్శన నిర్వహించారు. గ్రామ నడి బొడ్డున ఉన్న బొడ్రాయికి సమర్పించి అనంతరం గ్రామ దేవత అయిన ముత్యాలమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు.గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సస్యశ్యామలంగా సుభిక్షంగా ఉండాలంటూ గ్రామ దేవతలను ఈ సందర్భంగా



వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్,వైఎస్ ఎంపిపి అజ్మీర



విజయలక్ష్మీరాజు,వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు తిరుపతిరావు, గుడివాడ శ్రీనివాన్, కన్నమాల రాంబాబు,కన్నమాల చెన్నయ్య, వెంకటి,వెంకటేశ్వర్లు, కామా వెంకటేశ్వర్లు,మందా కన్నయ్య, కన్నమాల పార్వతమ్మ, చంద్రమ్మ,తంగిళ్లపల్లి తిరుపతిరావు,మేదర వెంకటేశ్వర్లు, కేసగాని రమణ,సీత, సుజాత,రహీమాన్‌బీ పాల్గొన్నారు.

## శివకు పరామర్శ



**కామేపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త:**
గోవింద్రాల గ్రామానికి చెందిన ఆలోత్ శివను ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్ వారి బృంద సభ్యులు ఆదివారం పరామర్శించారు.శివ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలికి శస్త్ర చికిత్స జరిగిన అనంతరం నివాస గృహంలో విశ్రాం తి తీసుకుంటున్నాడు వారినివాస గృహానికి వెళ్ళి పరామర్శించారు.ఆరోగ్య పరిస్దితిని అడిగి తెలుసుకున్నారు ధైర్యంగా ఉండాలని కోరారు.త్వరిత ‍గతిన ఆరోగ్యవంతంగా కోలుకోవాలని ఆకాంక్షించారు.పరామర్శించిన వారిలో షేక్ ఖాజా, పాటిబండ్ల ప్రసాద్, చా గర్ల అంజలి, ఉమ్మగాని ఉమారాణి,భూక్యాదేవి,నూకల కుమారి, మామిడాల మోహన్‌రావు ఉన్నారు.

## సునీత దీక్షకు ప్రజాసంఘాల సంఘీభావం

**కారేపల్లి, ఆగష్టు 21, ప్రభాతవార్త**
సింగరేణి మండలం ఎర్రబోడుకు చెందిన సునీత తన భర్త కోసం చేపట్టిన దీక్షకు ఆదివారం ప్రజాసంఘాల ప్రతినిదులు, మహిళా ప్రతినిదులు సంఘీభావం తెలిపారు. తన భర్తను అప్పగించాలంటూ 3 రోజులుగా అత్త ఇంటి ముందు నిరసన తెలుపుతున్న క్రమంలో శనివారం సునీత పై భర్త వేణు బంధువులు దౌర్జన్యం చేసి దాడికి యత్నించారు అయినా సునీత నిరసనను కొనసాగిస్తుంది. ఆమెకు నా య్యయం జరిగేంతవరకు మద్దతు ఉంటుందని తెలిపారు. ప్రేమించి పెళ్లి చేసుకుని మోసం చేసిన వేణుపై, కోడలిపై అత్తమామలు దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఐకెపి వివోల జిల్లా ప్రదాన కార్యదర్శి కుర్రా శ్రీనివాసరావు తెరాస మండల ఉపాధ్యక్షురాలు పప్పుల నిర్మల, శ్రీనివాస్, బొమ్మనబోయిన రాములు డిమాండ్‌చేసారు. సంఘీభావం తెలిపిన వారిలో సిపిఎం జిల్లా కమిటి సబ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె నరేంద్ర, ఎన్డీ కార్యదర్శి వై ప్రకాష్, పివోడబ్ల్యు నేత వై జానకి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్‌లు బాదితురాలు సునీతకు అండగా నిలుస్తామని పోలీసులు జోక్యం చేసుకుని సునీత భర్త వేణును రప్పించాలని కోరారు



# తొర్రూరు వార్త



## పంచాయతీల్లో వన మహోత్సవం



**వైరారూరల్, ఆగస్ట్ 21, ప్రభాతవార్త:**
వైరా మండలం సిరిపురం గ్రామంలో ఆదివారం భారత 75వ స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా వైరా మండల అభివృద్ధి అధికారి వెంకటపతిరాజు వజ్రోత్సవ్‌లో భాగంగా వనోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిరిపురం, విప్పలమడక గ్రామాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటి కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో కలిసి ఎంపిడిఇవో వెంకటపతిరాజు, ఎంపిపి పావవని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారి వెంకటపతిరాజు మాట్లాడుతూ గ్రామాల్లో మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగిందని, ఈ వన వహోతనసవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత పాల్గొని మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉపాధిహామీ సిబ్బంది, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బస్సు ద్విచక్ర వాహనం ఢీ వ్యక్తికి తీవ్రగాయాలు..



**కల్లూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామం వద్ద ఆదివారం మధ్యాహ్నం సమయంలో బస్సు, ద్విచక్ర వాహనం ఢీకొన్న సంఘటనలో పెనుబల్లికి చెందిన భయంతక గోపాలకృష్ణకు తీవ్ర గాయాలయ్యాయి. వివాహ శుభకార్యం నిమిత్తం కృష్ణా జిల్లా, గంపలగూడెం మండలం, ఊటుకూరుకు బయల్దేరిన గోపాలకృష్ణ ద్విచక్ర వాహనాన్ని మధిర డిపోకు చెందిన ఆర్టిసి బస్సు ఢీకొనడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో గోపాలకృష్ణ కాలు విరగ్గా, తలకు బలమైన గాయం కావడంతో 108లో కల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించినట్లు బంధువులు తెలిపారు. సోదరుడి ఫిర్యాదు మేరకు కల్లూరు పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు హరిత హారం

**కారేపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త**
75వ స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా ఆదివారం ఎంపిడివో కార్యాలయంలో నిర్వహించిన మెగా హరితహారం కార్యక్రమంలో డిఆర్‌డివ పిడి విద్యాచందన, అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం మెగా హరితకార్యక్రమం ద్వారా కోట్లాది మొక్కలను నాటుతుందని అన్నారు నాటిన ప్రతి మొక క్కను పరిరక్షించటంతోపాటు వాటి సంరక్షణను చేపట్టాలన్నారు. ఇప్పటికే పంచాయతీలు, మున్సిపాలిటీలలో ఎవెన్యూ ప్లాంటేషన్, పల్లె ప్రకృతి వనాల ద్వారా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

# గిరిజన చట్టాల అమలు కోసం తుడుందెబ్బ పోరాటం

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*

ఆదివాసీల హక్కుల కోసం ఏర్పాటు చేసిన గిరిజన చట్టాలను పాలకులు పకడ్బందీగా అమలు చేసే దిశగా తుడుందెబ్బ పోరాటాలను నిర్మిస్తున్నదని తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ అన్నారు. తుడుందెబ్బ జిల్లా శాఖ నూనత కార్యవర్గ నియామకంలో భాగంగా గూడూరులో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిఓనం.3ను చట్టం చేయాలని, రాజ్యాంగంలోని 5వ షెడ్యూలును అమలు చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కొరకు అమలు చేస్తున్న 1/70, పెసా చట్టాలను ఆయా ప్రాంతాలలో ఖచ్చితంగా వర్తింపచేయాలని డిమాండ్ చేసారు. లంబాడీలకు ఎస్టీ హోదాను రద్దు చేయాలని, ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడుభూములకు పట్టాలివ్వాలని అన్నారు. ఆదివాసీలకు రాజ్యాధికరం కొరకు తుడుందెబ్బ నిరంతరం కృషి చేస్తున్నదన్నారు. జోడెన్‌ఘడ్ రాష్ట్ర సాధన లక్ష్యంగా పని చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ వ్యవస్థాపక సభ్యుడు, జాతీయ కన్వీనర్ కల్తీ వీరస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొగ్గెల రామస్వామి, తాటి మధు పాల్గొన్నారు.

**జిల్లా నూతన కార్యవర్గం....**

తుడుందెబ్బ మహబూబాబాద్ జిల్లా నూతన కార్యవర్గ నియామకం చేపట్టినట్లు సుధాకర్ తెలిపారు. జిల్లా అధ్యక్షుడిగా బొల్లి సారయ్య, ప్రధాన కార్యదర్శిగా మోకాళ్ల శివకుమార్, ఉపాధ్యక్షులుగా కోరం భాగ్యలక్ష్మి, పోలెబోయిన రామనర్సయ్య, కార్యదర్శులుగా తుర్స నరేష్, సనప కుమార్, కత్తుల నగేష్, అశోక్, కోషాధికారులుగా దారం మహేందర్, అల్లెం వెంకటేశ్వర్లను నియమించినట్లు ఆయన ప్రకటించారు. సంఘ నియమ నిబంధనల ప్రకారం నూతన కార్యవర్గం నడచుకోవాలని సుధాకర్ కోరారు.



## వజ్రోత్సవ వేడుకల్లో హరితహారం

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త*

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవ ద్విసప్తాహ వేడుకల్లో భాగంగా ఆదివారం మండలంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు మండలంలోని మట్టెవాడ గ్రామంలో అక్కడి గ్రామపంచాయతి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు కాసిం, ఎంపిడిఓ విజయలక్ష్మి, ఎఫ్ఆర్వో సురేష్, ఎంపిఓ ప్రసాదరావు, ఎంపిటిసి రేగ ప్రవల్లికలింగేశ్వర్, సర్పంచ్ ఈసం సంధ్యసూర్యనారాయణలతో పాటు పలువురు అటవీ అధికారులు, పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

**గంగారంలో.....**

గంగారం మండలంలో ఆదివారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు వివిధ గ్రామాలలో మొక్కలు నాటగా ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, ఎంపిడిఓ పులి వెంకటేశ్వర్లు, సర్పంచ్ సారక్క, అటవీశాఖ అధికారులు, పంచాయతి కార్యదర్శి స్వరూప, సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామాల్లో సాంఘిక జాతీయ గీతాలాపన

*మల్యాల, ప్రభాత వార్త:*

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా మల్యాల మండలంలో ఆదివారం అన్ని గ్రామాలలో సామూహిక జాతీయ గీతాలాపన నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంతో పాటు గ్రామపంచాయితీల వద్ద పాల్గొన్నారు. కాగా ఓబులాపూర్ గ్రామంలో సామూహిక హరితహరం కార్యక్రమంలో భాగంగా పలుచోట్ల గ్రామ సర్పంచ్ పొన్నం సుగుణ ఆధ్వర్యంలో పలుచోట్ల పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు పొన్నం మల్లేశం గౌడ్, పంచాయితీ కార్యదర్శి అజేందర్, ఉపాధీ హామీ సిబ్బంది రాజు, వార్డు సభ్యులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత

*శంకరపట్నం, ప్రభాత వార్త:*

మండలంలోని తాడికల్ గ్రామంలో ఆపరేటివ్ సొసైటి సీఈఓ వేణు మాధవ్ ఆధ్వర్యంలో ఆదివారం సంఘ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వేణుమాధవ్ మాట్లాడుతూ..... మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఆయన అన్నారు. మొక్కలు నాటడం వలన పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సీఈవో వీరస్వామి, సిబ్బంది సతీష్, మహేందర్, రైతులు, నామ్ ప్రభాకర్, పొన్నం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రంతో పాటు కొలనూర్, కనగర్తి మొదలగు గ్రామాల్లో గొట్టేముక్కల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా పలు గ్రామాల్లో నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా కొలనూర్ ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ.... యువ నాయకుడు గొట్టేముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళు ఉండాలని దేవాలయాల్లో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొలనూర్ ఎంపిటిసి కరెంగుల శ్రీనివాస్, గోపరపల్లి మాజీ ఎంపిటిసి మటూరి రవి, రజనీకర్ రెడ్డి, రాచర్ల నవీన్ కుమార్, మణికంఠ, సందీప్, జిఎస్ఆర్ యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తిలో హరితహర కార్యక్రమం

**-- మొక్కలు నాటిన సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్**

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండలంలోని ఇందుర్తి గ్రామంలో హరితహరంలో భాగంగా సర్పంచ్ అంబాల సంధ్యారాణి శ్రీనివాస్ వాటర్ ట్యాంక్ వద్ద ఆదివారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... ప్రతి ఇంటింటికి మొక్కలు నాటాలని, మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యత మనందరి పైన ఉందని, మొక్కలు నాటడం వలన కాలుష్య నివారణ తొలగిపోతుందని మనందరం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొద్దిరెడ్డి రాజిరెడ్డి, గ్రామ స్పెషల్ ఆఫీసర్ లీల అంగాన్‌వాడీ, టీచర్ రమాదేవి, సిఏ రమ, మేట్ రాసాల అశోక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

*ఓదెల, ప్రభాత వార్త:*

ఓదెల మండల కేంద్రంతో పాటు కొలనూర్, కనగర్తి మొదలగు గ్రామాల్లో గొట్టేముక్కల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా ఆదివారం నిర్వహించారు. ఇందులో భాగంగా పలు గ్రామాల్లో నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా కొలనూర్ ఎంపిటిసి కారంగుల శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ.... యువ నాయకుడు గొట్టేముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో నిత్యావసర సరుకులు అందజేశామన్నారు. వారు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్ళు ఉండాలని దేవాలయాల్లో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కొలనూర్ ఎంపిటిసి కరెంగుల శ్రీనివాస్, గోపరపల్లి మాజీ ఎంపిటిసి మటూరి రవి, రజనీకర్ రెడ్డి, రాచర్ల నవీన్ కుమార్, మణికంఠ, సందీప్, జిఎస్ఆర్ యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## గూడూరులో ఘనంగా ఉట్ల పండుగ

*గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్తవ*

గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో



ఆదివారం రాత్రి ఉట్ల పండుగ ఘనంగా నిర్వహించారు. వైష్ణవ ఆగమ శాస్త్ర ప్రకారం ఈనెల 20న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఆలయంలో నిర్వహించారు. ఈ పరంపరలో ఆదివారం ఉట్ల పండుగ ఏర్పాటు చేసారు. ఈ వేడుకలో స్థానిక యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టి కొట్టారు. కృష్ణాష్టమి పండుగ తెల్లవారి ఉట్టు కొట్టుడు వేడుక నిర్వహించడం ఇక్కడి లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో గత అనేక సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తున్నది. ఉట్ల పండుగ నిర్వహణ కొరకు ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేసారు. కాగా పట్టణవాసులు ఈ వేడుకను ఆసక్తిగా తిలకించారు.

## మొక్కలు పర్యావరణానికి ఎంతో దోహదపడతాయి

**-- ఎంపిపి**

*వీణవంక, ప్రభాత వార్త:*

మొక్కలు పర్యావరణానికి ఎంతో దోహదపడతాయి ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, ఏఎమ్‌సి చైర్మన్ బాలకిషన్ రావులు అన్నారు. 75వ స్వాతంత్ర్య దిన వజ్రోత్సవ వేడుకలలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో మొక్కలు నాటడం జరిగింది. అందులో భాగంగా ఆదివారం చల్లూరు గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో గ్రామంలో సామూహికంగా ఎంపిపి, మార్కెట్ చైర్మన్, ఎంపిడివో శ్రీనివాస్, ఎంపివో ప్రభాకర్, సర్పంచ్ జ్యోతి రమేష్, ఎంపిటిసి సవిత మల్లయ్యతో పాటు గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొని మొక్కలు నాటారు.

## టిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో గెల్లు జన్మదిన వేడుకలు

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండల కేంద్రంలో టిఆర్ఎస్వీ నాయకుడు మ్యాడగోని భరత్ ఆధ్వర్యంలో ఆదివారం హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా టిఆర్ఎస్వీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అరవింద్, శ్రావణ్, శ్రీను, సందీప్‌తో పాటు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*వీణవంక, ప్రభాత వార్త:*

వీణవంక మండలం ఎలాబాక గ్రామానికి చెందిన వీణవంక మాజీ విండో చైర్మన్, ప్రస్తుత వీణవంక జడ్‌పిటిసి మాడ వనమాల భర్త సాధవ రెడ్డి తండ్రి గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న హుజురాబాద్ డివిజన్ ముస్లీం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు షఫీ యొద్దిన్ ఆదివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మోలుగూరి శ్రీనివాస్, సర్పంచ్ కాంతా రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నారాయణ రెడ్డి, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీడికల్ దేవాలయంలో రూ.4కోట్లతో ఆర్చిగేటు నిర్మాణం

**- దేవాలయ ప్రధాన రహదారి అభివృద్ధి**
**- జీడికల్ దేవాలయానికి అభివృద్ధిచేసే అవకాశం రావడం అదృష్టం**
**- శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి**
**- రాముడిపేరు చెప్పి కొందరు మతవిద్వేషాలు రెచ్చగొడుతున్నారు**



లింగాలఘణపురం, ఆగస్టు21, ప్రభాతవార్త:

మండలంలోని జీడికల్ శ్రీవీరాచల జీడికంటి సీతారామచంద్రస్వామి వారి దేవాలయం ఎంతో మహిమాన్వితమైనది. జగత్‌ప్రసిద్ధి చెందిన ఈ దేవాలయ అభివృద్ధికి అవకాశం రావడం తన పూర్వజన్మ సుకృతం అని వరంగల్ ఉమ్మడి జిల్లాస్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి జీడికల్లు దేవాలయానికి ఆర్చిగేటు నిర్మాణం, దేవాలయ రోడ్డు అభివృద్ధికి నాలుగుకోట్లు నిధులు మంజూరు చేశారు. ఆయా పనులకు ఆదివారం ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు దేవాలయ పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు లింగాల ఘణపురం జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనస్వాగతం పలికారు. వీరాచల శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఎమ్మెల్సీ పోచంపల్లి దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ ఏడాది మే 9వ తేదీన ఎమ్మెల్యే కోరిక మేరకు జీడికల్ దేవాలయానికి విచ్చేసిన సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చుకుంటున్నట్లు తెలిపారు. ఆదేవుడి ఆశీస్సులతో ఇక్కడికి రావడం నా అదృష్టం అన్నారు. 200ఏళ్ల నుంచి ఈ ఆలయానికి గుర్తింపు ఉందని, సీఎం కేసీఆర్ వచ్చాకే దేవాలయాలకు పూర్వవైభవం తీసుకొస్తున్నారన్నారు. ధూప దీప నైవేద్యాలకు నోచుకోని దేవాలయాలను సైతం అభివృద్ధి చేస్తున్నారన్నారు. యాదగిరి గుట్ట అత్యంత వైభవంగా తయారైందని, భక్తులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని, ఇదేక్రమంలో జీడికల్ దేవాలయాన్ని అభివృద్ధి చేసుకుంటున్నాం అన్నారు. దేవాలయ భూములపై సర్వే చేపట్టామని, అభివృద్ధికోసం మాస్టర్‌ప్లాన్ కూడా రూపొందించామన్నారు. యాదాద్రికి ఎలా పేరు వచ్చిందో ఈ జీడికల్‌కు అలా రావాలని, తెలంగాణలో ఈ పేరు మార్మోగాలని, అన్నిప్రాంతాల నుంచి వచ్చేలా జాతర జరిపేలా కృషిచేస్తానన్నారు. 44ఎకరాల్లో దేవాలయం, కళ్యాణ మంటపం, పార్కు, పార్కింగ్ ప్రదేశాలు, షాపింగ్ కాంప్లెక్స్ కోసం మాస్టర్‌ప్లాన్‌రూపకల్పన, మూడేళ్లలో పనులు పూర్తిచేసేందుకు కృషి చేస్తామని, దశలవారిగా నిధులు సమకూర్చి 50కోట్ల రూపాయలతో పూర్తిస్థాయి అభివద్ధి చేస్తామన్నారు. దీంతో ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, డబుల్‌రోడ్డు కూడా మంజూరు చేయించేలా కృషి చేస్తానని, సీసీరోడ్లు కూడా చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. శ్రీరాముడి పేరుచెప్పే నాయకులు భద్రాద్రికి, యాదాద్రికి రూపాయి ఇచ్చింది లేదని, పోనీ జీడికల్ రాముల వారి దేవాలయాన్ని పట్టించుకున్నారా ప్రజలు ఆలోచించాలని, చిచ్చుపెట్టడం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం ప్రజల సెంటిమెంట్‌తో ఓట్లు దండుకోవడం తప్ప వాళ్లు చేస్తున్నదేమిటన్నారు. జీడికల్‌గ్రామంలోని రామచంద్రస్వామి ఆలయానికి స్థానిక ఎమ్మెల్యే అభిమాన నాయకులు రాజయ్యతో రావడం సంతోషకరమని, లింగాలఘణపురం జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి ఈవిషయంలో చొరవ చూపి ఆహ్వానించడం అభినందనీయం అన్నారు. ఎంపీపీ, వైస్‌ఎంపీపీ, సర్పంచ్, ఆలయ చైర్మన్, ఈవోకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలోఎంపీపీ చిట్లజయశ్రీ ఉపేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బస్వగానిశ్రీనివాస్, నియోజకవర్గ వర్ బ్ర చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దూసరి గణపతి, దిశ కమిటీ సభ్యురాలు ఉడుగుల భాగ్యలక్ష్మీ, వైస్ ఎంపీపీ కిరణ్‌యాదవ్, సర్పంచ్ రాజు, ఆలయ చైర్మన్ బోయిని రాజు, సిద్దుగౌడ్ వివిధ గ్రామాల ఎంపీటీసీలు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ పార్టీ నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

రాయపర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త

టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని జగన్నాధపల్లి, దుబ్బతండా గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు బద్దం యాకుబ్‌రెడ్డి దేదావత్ రామ్‌చందర్ అనారోగ్యంతో బాధపడుతున్న వారిని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, రైతుబంధు మండల అధ్యక్షులు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తాంజనేయ స్వామి గుడి ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్న మంత్రి

రాయపర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జగన్నాధపల్లి గ్రామంలో గ్రామస్థుడు నంగునూరి సోమయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు సంపత్‌కుమార్, మోహన్‌రావు, అశోక్‌కుమార్‌ల సహకారంతో నూతనంగా నిర్మించిన భక్తంజనేయ స్వామి గుడి ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్ని గ్రామస్తులతో కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూడెల్లి శ్రీలత, శ్రీనివాస్, గ్రామస్తులు అనంతుల కృష్ణారెడ్డి, రంగారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, మద్దల యాకయ్య, మోహన్‌రెడ్డి, బద్దం వీరేందర్‌రెడ్డి, కొత్త నరేందర్‌రెడ్డి, భర్తపురం సంపత్ పాల్గొన్నారు.



## పలిమెల శివారులో పులి..!

పలిమెల, ఆగష్టు 21, ప్రభాతవార్త

పలిమెల మండలకేంద్రంలో ఆదివారం రోజు ఉదయం పొలం పనులకు వెళ్లిన రైతులకు పులి కనిపించినట్లు గ్రామస్థులు తెలిపారు. దీంతో సమాచారం తెలుసుకున్న అటవీ అధికారులు అడవిలోకి వెళ్లి పులి పాదముద్రలను గుర్తించారు. పులి పాదముద్రలు అన్నట్లుగా ఆనవాళ్లు లభించినట్లు అటవీ అధికారులు తెలిపారు. పశువుల కాపారులకు కూడా పశువులు మేత వేసే సమయంలో ఒక్కసారిగా బెదిరి చెల్లాచెదురు అయిపోయాయని తెలిపారు. పశువుల కాపారులు, పలిమెల చుట్టూ గ్రామాల ప్రజలు, రైతులు అడవిలోకి అవసరం నిమిత్తం వెళ్లకూడదని అటవీ శాఖ రేంజ్ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.



# మొక్కలు నాటిన కలెక్టర్



జనగామ, ఆగస్టు21, ప్రభాతవార్త:

స్వతంత్ర భారత వజ్రోత్సవాల దిస్వప్తాహ వేడుకలను పురస్కరించుకుని వనమహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య మొక్కలునాటారు. ఆదివారం జనగామ మున్సిపాలిటీ పరిధిలోని షామిర్‌పేట రహదారిలో ఏర్పాటు చేసిన డివైడర్లలో కలెక్టర్ మొక్కలు నాటారు. అనంతరం వడ్లకొండ వద్ద ఉన్న విద్యుత్ కేంద్రంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలోఎంపీపీ కళింగరాజు, అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్, జడ్పీ సీఈవో విజయలక్ష్మీ, డీఆర్‌డీఏ పీడీ రాంరెడ్డి, వడ్లకొండ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

**-కొడకండ్లలో..:**

మండలంలోని రామవరం గ్రామంలో సర్పంచ్ మందుల శిరీష-మల్లేశ్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈసందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సింద రామోజీ కార్యక్రమానికి హాజరై మొక్కలునాటారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ వైస్‌చైర్మన్‌మేటి సోమరాములు, మండల యూత్ అధ్యక్షుడు సతీష్, వార్డుసభ్యులు ఆశయయ్య, పులిగిల్ల కుమార్, నాయకులు తండా అంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## మల్హార్ తహశీల్దార్ శ్రీనివాస్ బదిలీ

మల్హార్‌రావు, ఆగష్టు 21, ప్రభాతవార్త

మల్హార్‌రావు మండల తహశీల్దార్‌గా విధులు నిర్వర్తిస్తున్న మొగిలి శ్రీనివాస్‌ను ఆకస్మికంగా బదిలీ అయ్యారు. ఆదివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా మొగిలి శ్రీనివాస్‌ను జిల్లాలోని చిట్యాల మండల తహశీల్దార్‌గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్ గత 11నెలలుగా మండలంలో విధులు నిర్వర్తించి ప్రజల మన్ననలు పొందారు. కాగా ఇంతకు ముందు చిట్యాల తహశీల్దార్‌గా విధులు నిర్వహించిన జివాకర్ రెడ్డి మల్హార్‌రావు నూతన తహశీల్దార్‌గా వస్తున్నట్లు సమాచారం.

## మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలి

పెద్దవంగర, ఆగస్టు 21, ప్రభాతవార్త ;



మొక్కలు నాటడమే కాదు వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని యంపిపి ఈదురు రాజేశ్వరీ ఐలయ్య అన్నారు. 75వ స్వాతంత్ర వజ్రోత్సవంలో భాగంగా ఆదివారం మండలం లోని ఎల్‌బి తండా, చిన్నవంగర గ్రామలలో రోడ్డుకి ఇరువైపులా తహశీల్దార్ రమేష్‌బాబుతో కలసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మొక్కల పర్యవేక్షణను కార్యదర్శులు, సర్పంచులు బాధ్యతగా తీసుకోవాలన్నారు. 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు విజయవంతం చేయడం హర్షనియమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ తారపూల్‌సింగ్ నాయక్, జలగం లక్ష్మి, డిఎల్‌పివో శరబోద్దిన్, ఇంచార్జి ఎంపివో జగదీష్, రైతు కోఆర్డినేటర్ ఉపేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రెడ్యానాయక్, టీఏలు యాకయ్య, సురేష్, పంచాయితీ కార్యదర్శులు రవి, పరమేష్, భరత్, సురేందర్, అశోక్, వీరన్న, జిపి సిబ్బందులు తదితరులు పాల్గొన్నారు.